## ఫ్రెండ్లీ కోర్టును పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్



2లో...




# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

సోమవారం 19, డిసెంబర్ 2022 | 16 పేజీలు




## విరమణలు వేలల్లో..

# నియామకాలు పదుల్లో

సింగరేణిలో నానాటికి తగ్గిపోతున్న కార్మికులు

1990 నుండి 2017 నాటికి సగానికి ఉద్యోగులు

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త:** దేశదేశాలకు వెలుగునిచ్చే సింగరేణి సంస్థలోని నల్లసూరీలు ప్రతి సంవత్సరానికి వేల సంఖ్యలో తగ్గిపోతున్నారు. సింగరేణి చరిత్ర లెక్కల ప్రకారం చూస్తే 1990లో లక్షా పదిహేను వేల మంది పర్మినెంట్ కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా 2017నాటి లెక్కల ప్రకారం 55 వేల మంది కార్మికులు ఉన్నట్లు, అయితే ప్రస్తుత సింగరేణి లెక్కల ప్రకారం చూస్తే సంస్థలో 43వేలపై మంది పర్మినెంట్ కార్మికుల మాత్రమే ఉన్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో పలువురు కార్మిక నాయకులు, రాజకీయ విశ్లేషకుల్లోంచి రాబోయే రోజుల్లో సింగరేణి సంస్థలో తగ్గిపోతున్న నల్లసూరీల ప్రభావంతో సంస్థ ప్రైయివేట్ వైపు పరుగులు పెడుతుందా.? అనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. అదే విధంగా సంస్థలో రోజురోజుకు పెరుగుతున్న రాజకీయ జోక్యంతో సంస్థలో ఉన్న కార్మికుల హక్కులు కాపాడుకోలేకపోవడంతో పాటు కొత్త హక్కులను సాధించుకోలేక, ఉన్న హక్కులను కొల్పోతున్నామని ఆయా కార్మిక సంఘాల నాయకుల్లోంచి విశ్వసనీయంగా తెలుస్తుంది.



2 లో..



## కోట్లు మింగిన

# ఏజెన్సీ రోడ్లు

- ఆ నాలుగు గ్రామాల రోడ్లకు మోక్షం ఎప్పుడో?
- నిర్లక్ష్యం నీడలోనే సాగుతున్న ఐటిడిప పనులు
- కేంద్ర అటవీ శాఖ అనుమతి ఇచ్చిన కదలని వైనం
- ఆదివాసీలకు తప్పని రోడ్డు కష్టాలు
- కోట్లు వెచ్చించిన లక్ష్యం నెరవేరని పనులు

తాడ్వాయి, ప్రభాతవార్త : ఏజెన్సీకి కోట్లాది నిధులు మంజూరు చేసినప్పటికీ రోడ్ల నిర్మాణం చేపట్టక పాట్లు తప్పడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుమూల గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణలకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా రోడ్లకు మోక్షం రావడం లేదు. ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండలం మారుమూలలోని ఆదివాసీలు నివసిస్తున్న గ్రామాలలో బీటీ రోడ్ల నిర్మాణం ఎప్పుడో కావాల్సి ఉంది. అయినప్పటికి ఐటిడిఏ ఆధ్వర్యంలో ఆ నాలుగు గ్రామాలకు బీటీ రోడ్ల పనులను చేపట్టాలని ఆదేశాలున్నా అటవీ శాఖ ఆటంకపడి పనులను నిలిపివేసింది. రోడ్ల పనులతో చెట్లు పాడువుతున్నాయని 5 సంవత్సరాలుగా పనులు చేపట్టానివ్వలేదు. ఏట్టకేలకు 2002లో కేంద్ర అటవీశాఖ అనుమతి ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది.

2 లో..

## బాలాజీ హాస్పిటల్‌లో

# పసికందు మృతి

డాక్టర్ నిర్లక్ష్యమే అంటూ బంధువుల ఆరోపణ

తన తప్పేమి లేదంటున్న డాక్టర్



2వ పేజీలో...

**నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త:** పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల బాలాజీ మల్టీ స్పెషాలిటి ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన పసికందు మృతి చెందిన చెందిన సంఘటన ఆదివారం ఉదయం నెలకొంది. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామానికి చెందిన హర్షమల్ల తేజ డెలివరీ కోసం పట్టణంలోని బాలాజీ హాస్పిటల్‌కు శనివారం సాయంత్రం వచ్చింది.

# డేంజర్‌గా మారిన కార్నర్

ప్రమాదాలపై పట్టింపేది..?

ఇప్పటికే నడి రోడ్డుపై రెండు వాహనాలు బోల్తా

**గూడూరు, ప్రభాతవార్త:** జాతీయ రహదారిపై గూడూరు పట్టణంలో ఉన్న ఓ మూలమలుపు వాహన ప్రమాదాలకు నెలవుగా మారింది. రహదారి నిర్మాణ పనులు పూర్తి కాని పరిస్థితిలో రోడ్డు సక్రమంగా లేక ఈ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2 లో..



# కోట్లు మింగిన ఏజెన్సీరోడ్లు




మొదటి పేజీ తరువాయి...

టెండర్లు చెపట్టాని కాంట్రాక్టర్లు పనులను ప్రారంభించి చేస్తుండగా నిలిపివేయించారు. ఈ క్రమంలో ఐదు నెలల క్రితం ఐదు గ్రామాలలో రోడ్లను నిర్మించవచ్చు అన్నారు. మండలంలోని ఉరక్టం నుంచి దొడ్ల వరకు బీటీ రోడ్లు నిర్మాణం, రెండు వంతెనలు, ఎనిమిది కల్వట్లు పనులకు గాను రూ.2.50కోట్లు నాలుగు కీలోమీటర్ల దూరం తాడ్వాయికి సమీపంలో గల కొండపర్తి గ్రామానికి హైవే రోడ్డు నుంచి గ్రామంలోకి 5 కీలోమీటర్ల దూరం రూ.1.10కోట్లు, అంతంపెల్లికి 16వ రోడ్డు నుంచి చెరువుదాకా కీలోమీటరు దూరంకి బీటీ నిర్మాణంనికి రూ.60 లక్షలు, మరోక గ్రామానికి కూడా రూ.20లక్షలు వచ్చాయి. అడవిశాఖ అధికారులు అనుమతులు ఇచ్చి సంవత్సరం కావస్తుంది. దేవుడు వరం ఇచ్చిన పూజారి గుడిలో దివించ లేదు అనే చందంగా ఐటిడిఏ అధికారులు వైఫ్ల్యం అడ్డం పడుతుందంటున్నారు. చేసిన పనులకు డబ్బులు ఇస్తేన్నే మిగతా పనులు చేస్తామని కాంట్రాక్టర్లు చేప్పారు. అందుకు అధికారులు ఒప్పుకోవకపోవడంతో పనులు పూర్తి చేస్తేనే డబ్బులు ఇస్తామని అధికారులు మొండికేసారు. దీంతో రోడ్డు పనులు అగిపోయాయి. ఆదివాసీ గిరజనులు ఇళ్ల నుంచి మండలా కేంద్రానికి రావలంటే కలినడక వస్తున్నారు. నిత్యవసర సరుకులు కొనుగోలు కోసం వ్యాధులు ప్రభలితే వైద్యం పొందుటకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రుణాల కోసం బ్యాంకులకు వెళ్ళే మహిళాలు అవస్థలు పడుతు వస్తున్నారు.






# ఫ్రెండ్లీ కోర్టును పరిశీలించిన హైకోర్టు చీఫ్ జస్టిస్

మొదటి పేజీ తరువాయి...

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ భుయాన్, హై కోర్టు న్యాయమూర్తి నవీన్‌రావ్, నోబుల్ అవార్డు గ్రహిత కైలాష్ సత్యర్థి పర్యటన జిల్లా కోర్టులో ఘన స్వాగతం పలికిన జిల్లా జడ్జి, న్యాయవాదులు వరంగల్ కోర్టు ఆవరణంలో ఆధునీకరించిన పోక్సో కోర్టు సందర్శన ఫ్రెనండ్లీ కోర్టును పరిశీలించిన హైకోర్టు చీఫన జస్టిస్ హాజరైన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం, వినయ్‌భాస్కర్, హానుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, వరంగల్ కలెక్టర్ డా.గోపి, మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్యా పాల్గొన్నారు.



# విరమణలు వేలల్లో.. నియామకాలు పదుల్లో

మొదటి పేజీ తరువాయి...

అయితే రాబోయ్యే రోజుల్లో రోజురోజుకి ఆస్తమిస్తున్న నల్ల సూరీల ప్రభావంతో, పెరుగుతున్న రాజకీయ జోక్యంతో సంస్థలో మిగిలి ఉన్న నల్లసూరీల హక్కులు కాలగర్భంలో కలిసిపోవడం జరుగుతుందని, అదే విధంగా అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థగా పేరొంది దేశదేశాలకు వెలుగుల నిచ్చే సింగరేణి సంస్థ ప్రైయివేట్ పరం ఖాయమని వీశ్వసనీయంగా తెలుస్తుంది.

**దిగిపోయే కార్మికులు వేళల్లో నియమాకాలు పదుల్లో:** సింగరేణిలోని ఎంతో మంది కార్మికులను మెడికల్ బోర్డుకు పిలిచిన నేపథ్యంలో యాభైం శాతం మంది కార్మికులు ఆన్‌ఫిట్ అవుతున్నారు. ఈ క్రమంలో ఉద్యోగంలో కొందరు వారుసులు చేరడం ఇష్టం లేకా తదితర కారణాలతో వారసత్వం జాబ్ ఒదులుకొని వారి వచ్చే మొత్తంను తీసుకుంటున్నారు. మిగిలిన యాభై శాతం మంది రెండు మూడెళ్లలో పదవీవిరమణలు చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సంస్థ వ్యాప్తంగా 3వేలపై మంది కార్మికులు పదవీవిరమణ చేసినట్లు ప్రాథమికంగా తెలిసింది. ఈ క్రమంలో నూతనంగా వారసత్వంతో వచ్చే కార్మికుల సంఖ్య అతి తక్కువగానే నమోదైతుంది. అంతే కాదు సంస్థలో నూతన నియమాకాలు పదుల సంఖ్యలో మాత్రమే చేపట్టడం అదే విధంగా నియామకాలు పూర్తి అవుతాయ్యో లేదో.? ఏ కోర్టు మెట్లను ఏ నిరుద్యోగి ఎక్కుతాడో తెలియని పరిస్థితి దరఖాస్తుదారుల్లో నెలకొంటోంది. దీంతో వేలల్లో దిగిపోయ్యే కార్మికుల సంఖ్య ఉంటుంటే నియామకాల ద్వారా వచ్చే కార్మికుల సంఖ్య పదుల్లో మాత్రమే ఉంటుంది.

**పాతుకుపోతున్న అధికారులతో మనుగడ ప్రశ్నార్థకం?:** సంస్థ వచ్చే భావితారాల వారుసులకు ఉపాధిని పెంచే విధంగా, పరోక్షంగా వేల మందికి ఉపాధిని పెంచే విధంగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. కానీ దీనికి విరుద్ధంగా కొందరు



రామగుండం రీజియన్‌లో ఏళ్ళుగా పాతుకుపోయిన అధికారుల స్వలాభంతో కొనసాగుతున్న టేండర్లో ఉన్న కార్మికులను తగ్గించుతున్నారని, ఈ నెపం పై స్థాయి అధికారులపై నేట్టి పాతుకుపోతున్న అధికారుల నిర్ణయంతో కాంట్రాక్టు కార్మికుల కడుపు కొడుతున్నారని కార్మికుల్లోంచి గుసగుసలు వినిపింస్తున్నాయి. కొత్త ప్రయాణం వైపు పాలన వెళ్తంది. అందుకే సంస్థ వ్యాప్తంగా ఏళ్ళుగా ఒకే చోట ఉన్న అధికారులను గుర్తించి వారిని వేరే చోటుకి బదిలీ చేయాలని కార్మికుల్లోంచి కార్మిక సంఘాల నాయకుల్లోంచి డిమాండ్ వినిపిస్తోంది. అప్పుడు నూతనంగా వచ్చే అధికారులతో పాలనలో మార్పులు కలుగుతాయని, ఏర్పడిన రాజకీయ, పలుకుబడులకు అడ్డుకట్ట పడుతోందని. దీంతో కొత్త అధికారి కొత్త పథకాలకు శ్రీకారం చుడుతూ కార్మిక సంక్షేమంకు పాటుపడుతారని, లేదంటే సంస్థ మనుగడకు ప్రశ్నార్థాం కానున్నదని కార్మికుల్లోంచి కార్మిక నాయకుల్లోంచి వినిపింస్తోంది.

# డేంజర్‌గా మారిన కార్నర్

మొదటి పేజీ తరువాయి...



మహబూబాబాద్-నర్సంపేట జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 365)పై గూడూరు వద్ద బస్టాండ్ ప్రాంతంలో ఉన్న మూలమలుపు వద్ద ప్రమాదాలను నివారించేందుకు అవసరమైన ఏర్పాట్లు లేని కారణంగా ఈ మధ్య రెండు మూడు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. అధృష్టవషాత్తు ప్రాణ నష్టం జరగపోయినా ఈ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఎక్కడో రోడ్డుపై జరిగే ప్రమాదాల మాట అటుంచితే పట్టణంలోని నడి బొడ్డున, నడి రోడ్డుపై చోటు చేసుకుంటున్న వాహన ప్రమాదాలపై ధృష్టి సారించని తీరు విమర్శలకు దారి తీస్తున్నది. రెండు మాసాల కాలంలోనే లోడ్‌తో ఉన్న ఒక కంటైనర్, ఒక డిసిఎం వాహనాలు ఈ మూలమలుపు వద్ద బోల్తా పడ్డాయి. ఓ ట్రాక్టర్ రోడ్డు ఎక్కలేని పరిస్థితిలో రివర్స్‌లో ఒక పండ్ల దుకాణం మీదికి దూసుకపోయింది. ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నా రోడ్డును బాగు చేసే ప్రయత్నాలు జరగడం లేదు. మూల మలుపు వద్ద గూడూరు లోపలికి వెళ్లే రోడ్డు ఎన్‌హెచ్ రోడ్డుకు సమంగా చేయకపోవడం వల్ల అక్కడ తరచుగా మట్టి కొట్టుకుపోయి లొందలుగా మారుతున్నది. ఇక రోడ్డు వెడల్పులో భాగంగా మూలమలుపు వద్ద కూడా రోడ్డును వెడల్పు చేసినప్పటికీ అక్కడి పనులను అర్థాంతరంగా వదిలేయడం వల్లనే లోడ్‌తో వచ్చిన వాహనాలు బోల్తా పడుతున్నాయని మోటర్ ఫీల్డ్ వారు, స్థానికులు, బస్టాండ్ ప్రాంత వ్యాపారులు ఆరోపిస్తున్నారు. రెండు మాసాల క్రితం న్యూస్‌ప్రింట్ లోడ్‌తో హన్మకొండ వెళుతున్న కంటైనర్, ఈనెల 17న కరీంనగర్‌కు ప్రత్తి లోడ్‌తో వెళుతున్న డిసిఎం వ్యాన్ రెండు కూడా తెల్లవారుజామున్నే ఈ మూలమలుపు వద్ద బోల్తా పడగా ఆ సమయంలో రోడ్డుపై ఎవరు ఉండని కారణంగా ప్రాణాలు పోయే ప్రమాదాలు తప్పిపోయాయి. అదే తెల్లవారుజామున కాకుండా పగటి వేళల్లో సెంటర్ రద్దీగా ఉన్న సమయంలో ఇలాంటి ప్రమాదాలు జరిగితే ఎదరురయ్యే నష్టం పెద్దగానే ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మూలమలుపులు సూచించే రేడియం బోర్డులు కానీ, రోడ్డుపై హెచ్చరికల గుర్తులు కానీ లేకపోవడం కూడా ఈ మూలమలుపుపై వాహనాలు పడిపోవడానికి కారణమని అంటున్నారు. అధికారులు ఇప్పటికైనా ఈ పరిస్థితిని గుర్తించి మూలమలుపు వద్ద ఇలాంటి ప్రమాదాలు జరగకుండా నివారించే దిశగా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు, చిరు వ్యాపారులు కోరుతున్నారు.

# బాలాజీ హాస్పిటల్‌లో పసికందు మృతి

మొదటి పేజీ తరువాయి...

ఆదివారం ఉదయం డాక్టర్ పుర్ణిమ డాక్టర్ డెలివరి చేయడంతో పాప ప్రసవించింది. పుట్టిన వెంటనే పాపను పిల్లల డాక్టర్ వద్దకు తీసుకు పోవాలని డాక్టర్ పూర్ణిమ సలహా ఇవ్వడంతో గర్భిని భర్త రాజ్‌కుమార్, బందువులు పాపను పిల్లల వైద్యాధికారి వద్దకు తీసుకుపోగా పరిశీలించిన డాక్టర్ పాప చనిపోయిందని తెలుపడంతో తిరిగి పాపను తీసుకొని ఆసుపత్రికి వచ్చి పాప మృతికి డాక్టరే కారణమంటూ బందువులు ఆందోళన చేశారు. ఈ క్రమంలో డాక్టర్‌పై ఫిర్యాదు చేసేందుకు బందువులు స్థానిక పోలీస్టేషన్‌కు వెల్లినట్లు తెలిసింది. ఇట్టి విషయమై పోలీసులను వివరణ కోరగా బయట పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరిం చుకుంటామని పోయారని పోలీసులు తెలిపారు.

**డాక్టర్ వివరణ...:** పసిపాప మృతిపై డాక్టర్ పూర్ణిమను వివరను కోరగా పుటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన తేజను పరీక్ష చేశామని ఆదివారం ఉదయం డెలివరి చేయగా పాప ఆరోగ్యంగా ఉందని పాపను పిల్లల వైద్యులకు చూపించాలని బందువుల చేతిలో పెట్టామని తెలిపారు. మూడు గంటల తర్వాత వచ్చి పాప చనిపోయిందంటూ తమపై ఆరోపణ చేస్తున్నారని పాప మృతిపై తమకు ఎలాంటి సంబందం లేదని తెలిపారు. పాప డెలివరి పుట్టిన అనంతరం పాప కదలికలు, బందువులకు అప్పగించిన దృశ్యాలన్ని తమ వద్ద రుజువులు ఉన్నాయని కావాలని తమపై ఆరోపణలు చేయడం సరికాదని తెలిపారు.





## మేధర సంఘం నూతన కమిటీ ఎన్నిక

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మండలంలోని మేధర సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కమిటీ గౌరవ అధ్యక్షులుగా కనికరపు లక్ష్మీనర్సు, అధ్యక్షులుగా వలిపిరెడ్డి తిరుపతిరావు, ఉప అధ్యక్షులుగా కొండ్రు ప్రసాదరావు, కార్యదర్శిగా వాసం శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా వలిపిరెడ్డి హరిబాబు, కోశాధికారిగా నందికట్టి కృష్ణార్జునరావులను ఎన్నుకున్నారు.

## పంచాయతీలో వర్కర్స్‌రకు చీరలు పంపిణీ

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాబ్ మండలం బూర్గంపహాడ్ పంచాయతీలో పనిచేసే వర్కర్స్‌కి క్రిస్మస్ సందర్భంగా చీరలను పినపాక నియోజకవర్గం బిబ్లాక్ కో ఆర్డినేటర్ బర్ల నాగమణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తానని బిబ్లాక్ కోఆర్డినేటర్ బర్ల నాగమణి తెలిపారు.

## రామయ్య సేవలో పాడేరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాడేరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## భద్రాచలంను మూడు ముక్కలుగా చేయడం వెనుక అంతర్యం ఏంటి..?

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*

భద్రాచలం మండలంలోని ఐదు పంచాయతీలను ఆంధ్రలో విలీనం చేసి అన్యాయం చేసిన పాలకులు మరోసారి భద్రాచలం కేంద్రాన్ని మూడు పంచాయతీలుగా మారుస్తూ అన్యాయానికి పూనుకోవడం సరికాదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.సాబీర్‌పాషా అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామపంచాయతీగానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారని, ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కలు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్.45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యదాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్ సిపిఐ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని అన్నారు.

# గోదావరి వరద బాధితుల ఆధ్వర్యంలో ర్యాలీ

*సారపాక ప్రభాతవార్త:*




భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలో గోదావరి వరద బాధితుల ఆధ్వర్యంలో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో జలదీక్ష నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2022 జూలై 17న ముఖ్యమంత్రి బాధితులకు ఇచ్చిన శాశ్వత పరిష్కారం హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాక, కృష్ణ సాగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇండ్లన్ని కట్టించాలని దీక్షలో కోరారు. రెవెన్యూ, ఫారెస్ట్ భూముల మధ్య సరిహద్దులను నిర్ణయించాలన్నారు. సొంత స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు ఆర్థిక సహకారం హామీ అమలు చేయానలి డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మద్దతు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ హుక్లా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, నాయకులు డి.పున్నంచంద్, జక్కం కొండలరావు, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొండపనేని కృష్ణయ్య, గోదావరి ముంపు వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, భూలక్ష్మి, ఎట్టి లక్ష్మణ్, సుజాత, భద్రమ్మ, అనంతలక్ష్మి, ధనసూరి అనసూ యమ్మ, తాళ్లూరి తయారమ్మ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి



*సారపాక ప్రభాతవార్త:*

బూర్గంపహాడ్ మండలం తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వరరావు అధ్యక్షతన పినపాక నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 21న ఖమ్మంలో జరపిగే నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభ విజయవంతం చేయడం గురించి చర్చించారు. ఈ యొక్క సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్ర టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోనే అన్ని మండలాల నుండి అన్ని గ్రామాల కార్యకర్తలను అభిమానులను, తెలుగుదేశం పార్టీ శ్రేణులను భారీగా సమీకరించి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గంలోని అన్ని మండల అధ్యక్ష కార్యదర్శుల అందరికీ సూచించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం బాధ్యులు వట్టం నారాయణ దొర పార్లమెంటరీ కార్యదర్శి వాసిరెడ్డి చలపతిరావు, పార్లమెంటరీ కార్యదర్శి కంచేటి వెంకటేశ్వరరావు, మణుగూరు మండల అధ్యక్షులు దొడ్డి కృష్ణ, బూర్గంపహాడ్ మండల మహిళా అధ్యక్షురాలు ఆకుల పద్మ, మణుగూరు మండల మహిళా అధ్యక్షురాలు ఖమరున్నీసా బేగం, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రావు, జిల్లా నాయకులు యార్లగడ్డ రాజా, ఐటిసిటిఎన్‌టియుసి అధికార యూనియన్ అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ఐటిసి అధికార యూనియన్ టిఎన్టీయూసీ చైర్మన్ గల్లా నాగభూషయ్య, పినపాక మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, బూర్గంపహాడ్ మండల అధికార ప్రతినిధి కాకర్ల సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంతోటి గురువయ్య, బీసీ సెల్ నాయకులు మామిడాల కృష్ణమూర్తి, తెలుగు యువత నాయకులు గొల్కొండ సాగర్‌నాయుడు, కృష్ణార్జున, యువత నాయకులు రామకృష్ణ, యువ నాయకుల వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## నేటి బందును జయప్రదం చేయండి

*భద్రాచలంటౌన్ ప్రభాతవార్త:*




భద్రాచలం గ్రామంపంచాయతీని మూడు గ్రామ పంచాయతీలుగా విభజించే 45వ జీవోను రద్దు చేయాలని భద్రాచలం గ్రామపంచాయతీ యధావిధిగా కొనసాగించాలని సోమవారం జరిగే భద్రాచలం బందును ప్రజలందరూ జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కౌన్సిల్ సభ్యులు కాపుల గోపి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. భద్రాద్రిపై వివక్ష కక్ష చూపుతున్న ప్రభుత్వంపై పోరాటమే మార్గమని భద్రాద్రి ప్రజలంతా ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోకపోతే భవిష్యత్తులో భద్రాద్రి శూన్యంగా మిగులుతుందని మూడు పంచాయతీల జీవో అనేది హాస్యాస్పదంగా ఉందని దానిని సమర్ధించుకుంటూ అధికార పార్టీ నాయకులు మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, మీసాల భాస్కరరావు, దారపునేని రమేష్, మువ్వ రామలక్ష్మి, దొడ్డిపట్ల శివప్రసాద్, సత్యానంద్, యువజన సంఘం బాధ్యులు ప్రదీప్, శివ, హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మారెడ్డి గణేష్, బద్ది బాబి, రాజు, దేవర, నాగరాజు, కల్లూరి శ్రీరాములు, జక్కం గోపి, బైరు వరలక్ష్మి, రమణమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 2022 నెహ్రూ క్రికెట్ కప్ విజేతగా నిలిచిన భద్రాచలం బ్లాస్టర్స్

*భద్రాచలం ప్రభాతవార్త:*



27వ నెహ్రూ క్రికెట్ కప్ ఫైనల్ మ్యాచ్‌లో భద్రాచలం బ్లాస్టర్స్ జట్టు భద్రాచలం బీసీఏ జట్టుపై గెలుపొందింది. భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో తాళ్లూరి భారతీదేవి జ్ఞాపకార్థం, లయన్స్ క్లబ్ ఆఫ్ భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న నెహ్రూ కప్ పోటీలు ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ముందుగా బాటింగ్ చేసిన భద్రాచలం బ్లాస్టర్స్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 155 పరుగులు సాధించారు. 156 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ చేసిన భద్రాచలం బీసీఏ జట్టు 128 పరుగుల చేసి ఆల్ ఔట్ అయ్యారు. భద్రాచలం బ్లాస్టర్స్ జట్టులోని కిరణ్ 3 సిక్సులు, 4 ఫోర్లు సహాయంతో బంతుల్లో 60 పరుగులుతో అద్భుతంగా బ్యాటింగ్ ప్రదర్శన చేసి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. ఈ కార్యక్రమంలో కప్ ఫౌండర్స్ తోటమళ్ళ బాలయోగి, వాతాడి దుర్గా అశోక్, అధ్యక్ష కార్యదర్శులు అట్లూరి శ్రీధర్, దాట్ల రాజు, కన్వీనర్ సలీం, గుమ్ములూరి శ్రీనివాసరావు, మడిపల్లి నాగార్జున, ఉడతా రమేష్, కుంచాల సదానందం, పొట్టాబత్తుల బాల మురళీ, గుమ్మడపు దుర్గాప్రసాద్, అట్లూరి ఆనంద్, రావులపల్లి శ్రీనివాసరావు, వేముల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# నూతన దంపతులకు మాజీ ఎమ్మెల్యే ఆశీర్వాదం

చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ శివారు లచ్చినాయక్‌తండాలో నూతన దంపతులను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. తండాకు చెందిన ఆంగోతు రాజేందర్ రాజేశ్వరిల వివాహ వేడుకల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మరో వేడుకల్లో ముగ్ధంపురం గ్రామానికి చెందిన స్నేహ- విశాల్ వివాహ వేడుకల్లో పాల్గొని దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మండల కమిటీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, కిసాన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సంపత్‌రెడ్డి, అమీరోద్దిన్, సర్పంచ్‌లు తూటి పావని రమేష్, సిద్దెన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచేరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## టార్కెట్ బాల్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి సీనియర్ టార్కెట్ బాల్ క్రీడా సెలక్షన్‌కు ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను టాస్ వేసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మండల పార్టీ అధ్యక్షులు స్థానిక కౌన్సిలర్, అసోసియేషన్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌నగర్‌లో సమస్యలను పట్టించుకోవాలని మున్సిపల్ చైర్మన్‌కు వినతి



నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

అంబేద్కర్ నగర్‌లో పేరుకుపోయిన సమస్యలను పట్టించుకోవాలని స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్‌కు గుడిసెవాసులు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దళిత రత్న కల్లెపెల్లి ప్రణయ్‌దీప్ మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ ఇంచార్జ్ దళిత రత్న అందె రవి డిఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు తడుగుల విజయ్, ఎంఎస్పీ పార్టీ నియోజకవర్గ కో కన్వీనర్ నర్సంపేటకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అనగారిన కులాలకు చెందిన సొంత ఇల్లు స్థలాలు లేని వారము సర్వే నెంబర్ 813 ప్రభుత్వ భూమిలో నివాసాలు ఏర్పాటు చేసుకొని 11 నెలలుగా జీవనం కొనసాగిస్తున్నామన్నారు. రోజువారి కూలీ పనులు చేసుకొని కుటుంబ పోషణ చేసుకొని జీవిస్తున్నాం, ఎండకు వానకు చలికి తట్టుకుంటూ జీవనం పోషణ చేసుకుంటున్నామని గుడిసె వాసులమైన మా అంబేద్కర్ నగర్ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మునిగె యాకోబ్, జలగం రమేష్, శ్రీనివాసచారి, దామెర సుధాకర్, గుంపుల మాలతీలత, మహాజన మహిళా సంఘం నగర అధికార ప్రతినిధి చిలుపాక యశోద, జిడ్డు సరోజన, దండు సరిత, ఆరోగ్య ము, రమాదేవి, లావణ్య, కల్లెపెల్లి రజిత, కుమ్మరి రజిత, శోభ, స్వప్న, భాగ్యమ్మ, సౌందర్య, అలేఖ్య, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ ఎంపిపికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శ



చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

చెన్నారావుపేట వైస్ ఎంపిపి బీఆంఎస్ మండల కన్వీనర్ కందికృష్ణారెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. వైస్ ఎంపిపి తన ఇంటి వద్దే శనివారం సాయంత్రం ప్రమాధవశాత్తు క్రింద పడటంతో చేతికి స్వల్పంగా ప్యాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి చేరుకొని వైస్ ఎంపిపిని పరామర్శించి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పి కోఆప్షన్ సబ్యులు ఎండి.రఫి, మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గణిత ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక

దుగ్గొండి, డిసెంబడర్ 18, ప్రభాతవార్త

తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.అజీజ్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం గణిత ఫోరం సమావేశం జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కనకయ్య, కోశాధికారి లోకేశ్వర్‌రావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాన ఉమామహేశ్వర్, దేవునూరి ఆనందం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు దొమ్మాటి బిక్షపతిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర పధాన కార్యదర్శి శ్యామ్ సుందర చార్యులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎ అజీజ్ మాట్లాడుతూ గణితంలో విద్యార్థులను ఆసక్తి పెంచే విధంగా నిరంతరం పాటుపడుతామన్నారు. విద్యార్థులకు గణతంలో మెలుకువలు పాటించి సులభతరంలో భోదించే విధంగా కృషి చేస్తామన్నారు. లెక్కలు అంటే భయం లేకుండా నిరంతరం సాధన చేయించే విధంగా శ్రమిస్తామన్నారు. గణితంలో విద్యార్థుల మేదస్సును పెంచే విధంగా చేస్తామన్నారు. నా ఎన్నికకు సహకరించిన గణిత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.





## జీవో ఒప్పందం అయ్యే వరకు సమ్మె కొనసాగింపు



నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

పట్టణంలో సివిల్ సప్లై గోదాం ప్రాంగణంలో ఏఐటియూసి అనుబంధ సంస్థ తెలంగాణ రాష్ట్ర సివిల్ సప్లై హమాలీ కార్మికుల సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు గడ్డ నాగేశ్వరరావు సభ వేదిక ఏర్పాటు యందు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పంజాల రమేష్, పంచ వృత్తుల సంఘం రాష్ట్ర అద్యక్షులు ఇల్లందుల సాంబయ్యలు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మొండి వైఖరి వెనక్కి తీసుకుంటూ జీవో అమలు పరిచి సివిల్ సప్లై హమాలీ కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ జనవరి 22 సంవత్సరంకు పెరిగిన రేట్లు అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర హమాలీ యూనియన్ మొత్తం 4000 మంది అమాలి కార్మికుల సమ్మెలో పాల్గొన్నారు. తక్కువ సమయంలో జీవో అమలు చేస్తూ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్స్‌కి న్యాయం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కే. మల్లయ్య, కే.నరసింహ, కిషోర్, టి.కుమార్, జి.కుమారస్వామి, మహేందర్, ఐలయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పదేవాలయంలో మహాన్నదానం



నర్సంపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

శ్రీదర్మశాస్త్ర అయ్యప్పదేవాయలంలో ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. 34వ రోజు మహాఅన్నదానంలో అన్నదాతలుగా నల్లగొండ మొగిలి భాగ్య లక్ష్మి, వీరేశలింగం రాధిక, కార్ల రాము రాధిక, కడప కృష్ణ మైమ, గోశాల శ్రావణి, జన్మదిన సందర్భంగా చింతల కమలాకంరెడ్డి, వనజసాయి, సుమిత్‌రెడ్డి, ఉమామహేశ్వర్, మంజుల పట్లూరి రాజయ్య, రాజమణి, జంగిలి రమేష్, పాశాల నరేష్, శ్రావణ్లుఉ పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ చేతుల మీదుగా బహూకరించిన నూతన వస్త్రాలను ధరించి స్వామివారికి శిరస్సుపై నైవేద్యం ధరించిస్తూ మాలాధార స్వామికి బిక్ష వడ్డించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం, శ్రీరాముల శంకరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, దొడ్డ వేణుగుప్తా, సైఫా, సురేష్, బీరం రవీందర్‌రెడ్డి, దోమకుంట్ల సదానందం, నందయ్య, స్వామి, పుల్లూరి కపిల్‌స్వామి, గౌడ్, పూల శ్రీధర్, కాట రఘు, భరత్‌రెడ్డి, ఆలయ అర్చకులు నిర్వాహార సాహు, ఆలయ సిబ్బంది గురుస్వాములు గుమస్తా, దేశ రాములు సాయి, గోపి, సుమన్, పాల్గొన్నారు.

# హెలిప్యాడ్ కోసం తాటి చెట్లను తొలగించడం సరికాదు

**కెజికెఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేసిన గీత కార్మికులు**

**గుండెబోయిన రవి గౌడ్, కారుపోతుల యాదగిరి గౌడ్**

**కారుపోతుల సత్యం, పెరుమండ్ల రాజేందర్, మార్క జయశంకర్**

*వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామం రామప్ప దేవాలయం వద్ద ఈ నెల 28న రాష్ట్రపతి రామప్పకు వస్తున్న సందర్భంగా హెలిప్యాడ్ దిగే స్థలంలో తాటిచెట్లు అడ్డుగా ఉన్నాయని 30 తాటి చెట్లను తొలగించాలని ఎక్సైజ్ అధికారులు ఆదేశాలు ఇవ్వడం సరైంది కాదని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన పాలంపేట గౌడ సంఘం అధ్యక్షులు కారుపోతుల సత్యం గౌడ్ అధ్యక్షతన హెలిప్యాడ్ వద్ద చెట్లను తొలగించిన స్థలాన్ని సందర్శించారు. అనంతరం తాటి చెట్లను తొలగించిన స్థలంలో గీత కార్మికులతో ధర్నా నిర్వహించారు. కారుపోతుల యాదగిరి గౌడ్ మాట్లాడుతూ రామప్పకు రాష్ట్రపతి రావడం హర్షించదగ్గ విషయమే అయినా తాటి చెట్లను తొలగించడం సరికాదని తెలిపారు. ఇప్పటికే పాలంపేట గ్రామంలో 105 మంది గీత కార్మికులు ఉంటే కేవలం ఒక చీరుకకు రెండు మూడు తాటి చెట్లు మాత్రమే వస్తున్నాయని దీనితో వారు ఉపాధి పొందలేక పోతున్నారని పేర్కొన్నారు. ఐదు ఎకరాల తాటి చెట్లను పెంచేందుకు స్థలం కేటాయించిన తరువాతనే హెలీప్యాడ్ ఏరా ్పటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల సుధాకర్, కోల శ్రీనివాస్ గౌడ్, బొనగాని రమేష్ గౌడ్, తడుక బాబు గౌడ్, తడుక కుమార్ గౌడ్, కుడికంటి శ్రీనివాస్ గౌడ్, ముత్యాల సదయ్య గౌడ్, జనగాం పద్మయ్య గౌడ్, జనగాం కొమురయ్య, రాంబాబు గౌడ్, జనగాం రవి గౌడ్, మార్క జయశంకర్ గౌడ్, ఎల్లల బిక్షపతి గౌడ్, కుడికంటి రాజు గౌడ్, బొమ్మ సాంబయ్య గౌడ్, రాపర్తి ఐలయ్య గౌడ్, రాపర్తి మోహన్ గౌడ్, కుమార్ గౌడ్, రాజు గౌడ్, రాజమౌళి గౌడ్, పెరుమండ్ల రాజేందర్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు.



## అధికారులకు ప్రభుత్వ భూములు కనిపించడం లేదా..?

**వెంకటాపూర్ అభివృద్ధి పై చిన్నచూపు ఎందుకు**

**బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్**

*వెంకటాపూర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలో వందలాది ఎకరాల ప్రభుత ్వ భూములు ఉన్న జిల్లా అధికారులకు కనిపించడం లేదా బిజెపి మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ ప్రశ ్నించారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో ఆదివారం మాట్లాడుతూ ప్రపంచ వారసత ్వ సంపదగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం నుంచి ఎటు చూసినా ప్రభుత్వ భూములే ఉన్నాయని అన్నారు. ఈ నెల 28న రామప్పకు రాష్ట్రపతి రానున్న నేపథ్యంలో కనీసం హెలిపాడ్ నిర్మాణం కోసం కూడా ప్రభుత్వ భూములను గుర్తించలేని స్థితిలో అధికారులు ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా కేంద్రానికి ఆరు కిలో మీటర్ల దూరంలో ఉన్న జవహర్ నగర్, లింగాపూర్ గ్రామాలలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. జాతీయ రహ దారిని ఆనుకొని ఉన్న ఈ ప్రాంతంలో రానున్న రోజుల్లో అభివృద్ధి పరచాలంటే ఇక్కడ ఆర్టీఏ ఆఫీస్, ప్రభుత్వ కాలేజీల, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాల కోసం వినియో గించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత ్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని ఆయన కోరారు. ఆయన వెంట బిజెపి నాయకులు తంగళ్లపల్లి శ్రీధర్, తక్కల్లపల్లి సుమన్ రావు, సోనాసింగ్ పాల్గొన్నారు.



## దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు పంపిణీ

**పేదలకు క్యాలెండర్ల అందజేత**

**పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత**

**మున్సిపల్ కమీషనర్ (విఆర్ఎస్) దేవ్ సింగ్**

*ములుగు, డిసెంబర్ 18, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మున్సి పల్ కమీషనర్ (విఆర్ఎస్) భూక్య దేవ్ సింగ్ ఆదివారం నిరుపేదలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులతో పాటు క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా 75 కుటుంబాలకు దుప్పట్లు, జ్యూట్ బ్యాగులు, 2023 మంది ప్రజలకు 200 కా ్యలండర్లను పంపిణీన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలు కంటి నిండా నిద్రపోవాలనే సంకల్పంతో ఇలాంటి కార్యక్రమానికి కంకణం కట్టుకున్నామని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు జ్యూట్ బ్యాగులు అందజేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, యూత్ సభ్యులు చేను నరేష్, బీరెల్లి మనోజ్, బీరెల్లి రవితేజ, శనిగరం ఆనంద్, అంబాల ప్రవీణ్, గోస్కుల వినయ్, చిర సిద్దు, యాదండ్ల బాలకృష్ణ, కారుపోతుల సుమన్, ఆలకుంట్ల సాగర్, భూక్య వాల్ సింగ్, బీరెల్లి తిరుపతి, రెడ్డి లచ్చులు, దిగిని సంపత్, పాలకుర్తి సురేశ్, గ్రామ ప్రజలు కొత్తపల్లి దేవక్క, వేల్పుగొండ సంపత్, సమ్మక్క, ప్రమీల, రాజక్క గ్రామస్థులు పాల్గొన్నారు.



# కూలిన వంతెనను వెంటనే నిర్మించాలి

**- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కార్పొరేటర్‌గా వ్యవహరిస్తున్న రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్‌లో కూలిపోయిన వంతెనను వెంటనే నిర్మించాలని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం 30వ డివిజన్‌లోని హనుమాన్‌నగర్ బస్తీలో డివిజన్ ఇన్‌ఛార్జి రేణికుంట్ల ప్రీతం ఆధ్వర్యంలో సిపిఐ బృందంతో కలిసి కూలి పోయిన వంతెనను నాయకులు పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందల కోట్ల రూపాయలతో డివిజన్‌లో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రామగుండం నగర పాలక వర్గం కార్పొరేషన్ మేయర్‌గా ఉన్న డివిజన్‌లోనే అనేక సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మేయర్ అభివృద్ధికి ఇదే నిదర్శనమని ఆయన విమర్శించారు. 30వ డివిజన్‌లో వంతెన కూలిపోయి 20 రోజులు గడుస్తున్న పట్టించు కోపోవడం సిగ్గు చేటని ఆయన విమ ర్శించారు. కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలన్న, సింగరేణి ఆసుపత్రికి వెళ్లాలన్న, నిత్యం వస్తువుల కోసం వెళ్లాలన్న అదే మార్గం కాబట్టి తక్షణమే వంతెనను నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యా లయాన్ని 30వ డివిజన్ ప్రజలతో కలిసి ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపురి సూర్య, రాజు, దీపక్, మల్లయ్య, చంద్రయ్య తదితరులున్నారు.



# ములుగు వార్త

## ఆత్మహత్య చేసుకున్న రైతుకు ఆర్థిక చేయూత

*చొప్పదండి ప్రబాతవార్త:*



మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు అట్ల కనుకయ్య అప్పుల బాద తలాలేక ఆత్మహత్య చేసుకోగా అదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు కుటుంబ సభ్యులను పరమార్శించి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.

## హీర్ అశ్విన్‌ను కలిసిన వడ్లూరి గంగరాజు

*చొప్పదండి ప్రభాతవార్త:*



కరీంనగర్ నగరంలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన రాజు గారి గది ఫేమ్ హీరో అశ్విన్‌బాబును జిల్లా మున్సి పల్ కౌన్సిల్ ఫోరం చైర్మెన్ వడ్లూరి గంగరాజు మార్యద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలబోకే అందజేసి స్వాగతం పలికారు. అయనతో కలిసి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డా. ఒంకార్, సాగర్, రమణ, సాయి, తదితరులు పాల్గోన్నారు.

## 7,8 వార్డులలో బిఆర్ఎస్ అభ్యర్థి నామాల ఉమ విస్తృత ప్రచారం

*వేములవాడ, ప్రభాతవార్త :*



వేములవాడ టౌన్ సెస్ డైరెక్టర్‌గా ఎన్నికల్లో పోటీ చేస్తున్న వేములవాడ మాజీ మున్సి పల్ చైర్‌పర్సన్ నామాల ఉమా లక్ష్మీరాజం తిప్పాపూర్‌లోని 7,8 వార్డులలో ఆదివారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నామాల ఉమ మాట్లాడుతూ సెస్ డైరెక్టర్‌గా తనను గెలిపిస్తే విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. సెస్ వినియోగదారులు విద్యుత్ సమస్యలు పరిష్కారం కావాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే సాధ్యమవుతుందని సెస్ డైరెక్టర్‌గా ఒక్క అవకాశం కల్పిస్తే సెస్ వినియోగదారులకు రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కౌన్సిలర్ కందుల క్రాంతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ

◆ నడికూడలో పంటలను పరిశీలించిన పరకాల ఇంచార్జ్ గన్నోజు ◆ గత సంవత్సరం అకాల వర్షంతో.. ◆ ఇపుడు నల్లిపురుగు సోకి మిర్చి రైతులకు నష్టాలు ◆ ప్రభుత్వం రైతులకు పరిహారం అందించాలని డిమాండ్.



**నడికూడ, ప్రభాతవార్త:** రైతులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ గన్నోజు శ్రీనివాసచారి అన్నారు. నడికూడ మండలంలో పలువురి పంటలను పరిశీలించారు. మిర్చి పంటలకు నల్లిపురుగు సోకి పంటలు పాడవుతున్నాయని సంబందిత అధికారులు గాని స్తానిక ఎమ్మెల్యే గాని రైతులను పట్టించుకున్న దాఖలాలు కనపడుతలేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నడికూడ మండల పరిదిలోని గ్రామాల్లో గత సంవత్సరం పడిన అకాల వర్షంతో రైతులు భారీగా నష్టపోగా ఇపుడు నల్లిపురుగుతో మిర్చి పంటలు పాడవుతున్నాయన్నారు. గత సంవత్సరం అకాల వర్షంతో పాడయిన ఇదే పంటలను పరిశీలించడానికి సీఎం కేసీఆర్ వస్తారని రాక మంత్రులు, ఎమ్మెల్యేలు అధికారులు వచ్చారని అన్నారు. రైతులకు పరిహారం అందిస్తామని భరోసా కల్పించి ఇంత వరకు నష్టపరిహారం అందించలేదని అన్నారు. మంత్రుల పర్యటనకు యాబై లక్షలు ఖర్చు చేశారు కాని ఇంత వరకు రైతులను ఆదుకున్నది లేదన్నారు. అభివృద్ధి ప్రధాత అని చెప్పుకునే స్తానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. నష్టపోయిన రైతు కుటుంబాలు ఎమ్మెల్యేకు కనపడడం లేదా అని ప్రశ్నించారు. రోజురోజుకు ప్రభుత్వం దిగజారిపోతున్నదని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే సీఎం కేసీఆర్ రైతులను పట్టించుకోవడం లేదు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన పాపాన పోలేదని అన్నారు. రైతురుణ మాఫీ, ఉచితంగా యూరియా ఇస్తామని ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని రాబోయే రోజుల్లో రైతులు గుణపాఠం చెబుతారని అన్నారు. రైతు కుటుంబాలకు న్యాయం జరిగే వరకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందివ్వాలిన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు యుగెందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా వర్శిటీ ఉద్యోగులసంఘం ఉపాధ్యక్షులుగా పుల్లా శ్రీనివాస్



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 18 ప్రభాతవార్త :** ఆల్ ఇండియా వర్శిటీ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులుగా డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీహార్ రాష్ట్రంలోని దర్భంగలో జరుగుతున్న అఖిల భారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల మహాసభల్లో డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్ కాకతీయ యూనివర్శిటీలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా, వర్శిటీ టెక్నికల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో వర్శిటీల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి సమర్థవంతంగా పరిష్కరించారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో వర్శిటీల్లో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని, వాటిని వెంటనే పరిష్కరించాలని ఉపాధ్యక్షులుగా ఎంపికైన శ్రీనివాస్ డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వర్శిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఈసం నారాయణ, డాక్టర్ సంగాల ఎఫ్రామ్‌రాజ్, డాక్టర్ కొట్టె భాస్కర్ తదితరులు అభినందించారు.

## సాధ్యనాయక్ మరణం పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే అరూరి



**పర్వతగిరి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామ సర్పంచ్ మూడు సాధన్యనాయక్ అనారోగ్యంతో మరణించడం పార్టీకి తీరని లోటని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మాతృదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధించి ఎమ్మెల్యే వారి కుటుం సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సాధ్యనాయక్ లాంటి నాయకున్ని కోల్పోవడం చాలా బాధాకరమని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**రాయపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన మునుకుంట్ల సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆదివారం మృతురాలి కుమారుడు మునుకుంట్ల మహేందర్ బాల్య స్నేహితులు బాదిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఎండి అస్గర్, అలీ, ఎండి, కుత్బు ద్దీన్, ఎండి సతీం, హెచ్ సతీష్, సంతోష్, రమేషన, చంద్ర, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**రాయపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలు తయారు చేసి ప్రతి విద్యార్థికి న్యాయమైన నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం మండలంలోని ఇల్లంద గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో మౌళిక వసతుల ఏర్పాటుకు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారు కోటి నాలుగు లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల స్థాయిలో గణితంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ఎంతో ప్రాధాన్యతతో కూడుకున్న కార్యక్రమం అని, సమాజ ప్రగతితో పాటు వ్యక్తిగతంగా కూడా ప్రతీ ఒక్కరి అభివృద్ధిలో పాఠశాల విద్యనే మూలమని గుర్తు చేశారు. రాష్ట్రంలోని ప్రతీ విద్యార్థికి అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో మన ఊరు మన బడి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం, విద్యుద్దీకరణ పై కప్పు మరమ్మత్తులు, ఫ్లోరింగ్, డ్రైనింగ్, హాల్ నిర్మాణం, వంట గది నిర్మాణం, ప్రహారీగోడ, నీటి వసతితో కూడిన టాయిలెట్స్, అదునాత ఫర్నిచర్ తదితర సౌకర్యాలన్నీ సమాకూరుతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థను పటిష్టం చేసేందుకు సీఎం కేసిఆర్ ఇప్పటికే అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య పట్ల అభివృద్ధి పట్ల ప్రజా సంక్షేమం పట్ల అహర్నిషలు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## నోబెల్ అవార్డు గ్రహీతకు ఆహ్వానం పలికిన చీఫ్‌విప్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** హనుమకొండ జిల్లా పర్యటనకు విచ్చేసిన భారతీయ బాలల హక్కుల ఉద్యమకారుల నోబెల్ బహుమతి గ్రహిత కూలాష్ సత్యర్థిని నిట్ క్యాంపస్ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌హాస్కర్ స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతు ఆవేదన



**ప్రభాతవార్త**

ఇందులో భాగంగా కౌలు రైతు భాదితురాలు ఆవేదన వ్యక్తం చేస్తూ పోయిన సంవత్సరం 5 ఎకరాలు కౌలుకు తీసుకొని పంట పండించామని అకాల వర్షం వలన పంట పూర్తిగా పాడయి దాదాపు 15 లక్షల వరకు నష్టపోయామని తెలిపింది. అపుడు కూడా పంట వేశాక నల్లిపురుగుతో పంట పాడవుతుందని తన కుటుంబం రోడ్డున పడే పరిస్తితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేసింది. పలువురు రైతులు కూడా వారి ఆవేదనను వ్యక్తం చేస్తూ ప్రభుత్వం పరిహారం అందించాలని కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




**రాయపర్తి, డిసెంబర్ 18, ప్రభాతవార్త**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆడి పాడి గత స్మృతులను స్మరించుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్దులు నేర్పిన గురువులు రఘునందన్‌రెడ్డి, రామ్ నర్సయ్య, పరాశరం వెంకటరత్నమాచార్యులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగాని వెంకట వరప్రసాద్, కుంట రమేష్‌యాదవ్, మహమ్మద్, షబ్బీర్, సీహెచ్ కృష్ణకుమార్, ఎనగందుల ప్రణిత్‌కుమార్, సిమెచ్ రాధిక, మంజుల, రజిత, మహ్మమ్మద్, అన్వర్, ఉమేష్, రాజయ్య, శివకుమార్, జ్యోతి, కళ్యాణి, ఫణీంద్ర, ఎం.కృష్ణకుమార్, మామిండ్ల అశోక్‌కుమార్, మమత, ఝూన్సీ తదితరులు పాల్గొన్నారు.

# చర్చి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నరేందర్

**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
డివిజన్ ఖిల్లా వరంగల్ పడమర కోటలో నూతన కల్వరి బాప్టిస్టు చర్చి నిర్మాణం కోసం మూలరాయి స్థాపన (శంఖుస్థాపన) కార్యక్రమాన్ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసయ్య కృపతో అందరూ బాగుండాలి అని ఆయన బోధనలు ఆచరణీయమని, కల్వరి బాప్టిస్ట్ చర్చి నిర్మాణం కోసం తాను సహకరిస్తానన్నారు. దళిత గిరిజన బహుజనుల పక్షాన నిలబడుతున్న సెక్యులర్ పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. క్రైస్తవుల కోసం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ బోగి సువర్ణ సురేష్, పాస్టర్ గంధం జేమ్స్ సుందర్, నాయకులు కోటి, నర్సింగ, రవి, మేకల ఎల్లయ్య, నలిగంటి



అభిషేక్, అభిలాష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# 21న హరిహర పుత్ర అయ్యప్పస్వామి సేవాసమితి మహా పడిపూజ



**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:**
హరిహర పుత్ర అయ్యప్పస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పడిపూజ మహా అన్న దానం పోస్టర్‌ను తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, 34వ డివిజన్ కార్పోరేటర్ దిడ్డి కుమారస్వామితో కలిసి ఆవిష్కరించారు. ఆదివారం శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్ గౌడ్, బత్తుల సత్యం ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమం ఈ నెల 21 బుధవారం శివనగర్ రామాలయంలో పడిపూజతో పాటు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నందున తూర్పు ఎమ్మెల్యే నరేందర్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా గురుస్వామి సతీష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పడిపూజ కార్యక్రమానికి నగరంలోని స్వాములు, భక్తులు అందరూ హాజరై అయ్యప్ప స్వామి కటాక్ష వీక్షణాలకు పాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రవీణ్ గురు స్వామి, మల్యాల రాజేశ్వర్, సురేష్ కుమార్, ఇట్టబోయిన రమేష్, మంగని కృష్ణ, సాంబయ్య, ఇతర గురు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి రద్దు నగర కమీషనర్ ప్రావీణ్య

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
19 సోమవారం జీడబ్ల్యూఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జీడబ్ల్యూఎంసీ కమీషనర్ పి.ప్రావీణ్య ఓ ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపిపి

**నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీ యువ నాయకులు దేవనబోయిన వినోద్‌యాదవ్ వివాహ వేడుకలకు మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్ ఆశీర్వదించారు. వీరితో పాటు బిజెపి మండల నాయకులు సూలం సారయ్య, వార్డు సభ్యులు బండారి రమేష్‌యాదవ్, మూసిన మాదవ్, కాసు మల్లికార్జున్‌రెడ్డి, దేవనబోయిన విజేందర్‌యాదవ్, గోపగాని శ్రీకాంత్‌గౌడ్, మహమ్మద్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా తీసి ఉన్న కాల్వ పూడ్చివేత

## -వార్త ప్రభావం

**చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో ప్రమాద కరంగా ఉన్న కాల్వను గ్రామ పంచాయతీ ఎట్టకేలకు పూడ్చి వేశారు. గ్రామం చింతనే మూల మలుపు వద్ద కొన్ని రోజుల క్రితం కాల్వను తవ్వి వదిలేశారు. ఎవరు తీశారో.. ఎందుకు తీశారో.. తెలియని పరిస్థితి నెలకొంది. ఈ కాల్వ మూల మలుపు వద్ద ప్రమాధకరంగా ఉండటంతో కాల్వను తవ్వారు... పనులు ఆపారు. అంటూ వార్త దినపత్రికలో ఇటీవలే కథనం వెలువడింది. దీనిపై గ్రామ పంచాయతి స్పందించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకున్నారు. యంత్రం సహాయంతో ప్రమాధకరంగా ఉన్నటు వంటి కాల్వ మట్టిని మొత్తం పూడ్చివేశారు. అనుమతి లేకుండా తీయడమే కాకుండా తీసి అలానే వదిలేయడం పట్ల సర్పంచ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రయాణికుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాల్వను పూడ్చివేయడం జరిగిందని సర్పంచ్ పేర్కొన్నారు.






## కార్మికులకు అండగా బీఎస్ఆర్‌కేఎస్ నిలబడుతుంది

**జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రమేష్‌పటేల్**



**ప్రభాతవార్త- వరంగల్**
భవన నిర్మాణ రంగాల కార్మికులకు ఎల్లవేళలా బీఎస్ఆర్ కేఎస్ అండగా ఉంటుందని వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రమేష్ పటేల్ అన్నారు. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన బీఎన్ఆర్ కేఎస్ మండల కార్యదర్శి కందికొండ ప్రభాకర్ యొక్క సోదరుడు కందికొండ అశోక్ అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది. ఇతర కార్మిక నాయకుల ద్వారా మరణించిన అశోక్‌కు సంబంధించిన పలు విషయాలు తెలుసుకొని వారి స్వగ్రహానికి బీఆర్ఎస్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుల్ల మల్లం రమేష్‌పటేల్ సమక్షంలో పలువురు కార్మిక నాయకులు చేరుకొని ప్రార్థివ దేహానికి పూలమాల వేసి ప్రగాడ సంతాపం తెలియజేసి వారి కుటుంబాన్ని ఓదర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ కార్మికులకే కాదు వారి కుటుంబాలకు కూడా సంఘం అండగా ఉంటూ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎంబాడి నరసింహస్వామి, జిల్లా కోశాధికారి ఎండిజావిద్, మేకల రాజు, మూగల రవీందర్, కొల్లూరి రాజమౌళి, కొల్లూరి వీరస్వామి, ఎంబాడి రాజు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి తనుశ్రీకి అభినందనలు తెలిపిన కార్పోరేటర్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 18, ప్రభాతవార్త**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ హెచ్‌సీ ఏబీసీసీఐ అండర్ 15 మహిళల వన్డే డొమెస్టిక్ ట్రోఫి 2022-2023 రాష్ట్ర జట్టుకు ఎంపికైన సందర్భంగా నాయిని సాయి తనుశ్రీకి 33వ డివిజన్ కార్పోరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత విద్యలోనే కాకుండా క్రీడారంగంలోనూ అత్యున్నత స్థాయికి ఎదగాలని, నేటియువతకు క్రీడలు శారీరక మానసిక శక్తికి తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## ఘనంగా శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలో శ్రీశ్రీరామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్రను కార్యక్రమ నిర్వాహకులు శ్రీమహాశృంగదాస్ ప్రభు ఆధ్వర్యంలో



ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆదివారం సాయంత్రం జనగామ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు శ్రీశ్రీ రామచంద్ర ప్రభువు విజయోత్సవ రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ రథయాత్ర కార్యక్రమం సమాజంలో భగవంతునిపై భక్తిభావం పెరిగి సమాజంలో సత్ప్రవర్తన పెరగాలనే ఉద్దేశంతో ఇస్కాన్ కూకట్‌పల్లి ఆధ్వర్యంలో జరిగింది. ఈ రథయాత్ర కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన హరేకృష్ణ మహామంత్రం సంకీర్తనలు చేయుచు భక్తిభావంలో పరవశించిపోయారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణమాచార్యులు, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, వీహెచ్‌పీ కార్యవర్గ సభ్యులు బచ్చు బాలరాజు, బజాజ్‌తో పాటు పట్టణ ముఖ్యప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీనాగులమ్మ దేవత విగ్రహప్రతిష్ఠ మహోత్సవం

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**
ప్రజలందరు భక్తిమార్గంలో నడిచినప్పుడే సమాజశాంతికి దోహదపడుతుందని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోగల నాగులమ్మ దేవాలయంలో శ్రీనాగులమ్మ దేవత విగ్రహం ప్రతిష్ట మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ధర్మకర్త సింగారం చంద్రాయ్య నిర్వహణలో స్థానిక సర్పంచ్ పసునూరి మధుసూదన్ ఆధ్వర్యంలో నాగులమ్మ విగ్రహం ఆలయంలో ప్రతిష్ఠించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నాగులమ్మ ఆలయ ఏర్పాటు, విగ్రహ ప్రతిష్టాపనతో పండుగ వాతావరణం నెలకొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏఎంసీ చైర్మన్ పేరం రాము, మండలపార్టీ అధ్యక్షులు రామోజీ, పట్టణ అధ్యక్షులు వెంకటనారాయణ, మార్కెట్ డైరెక్టర్ కుందూరు అమరేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి.నజీర్, పూజారులు గౌతమ్‌సిద్ధాంతి, సోమేశ్వర శర్మ, మండల యూత్ అధ్యక్షులు సతీష్, ఉపసర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, ఎండి.షెన్న, డి.సోమయ్య, ధర్మేందర్, గురుమూర్తి, కుమార్ పాల్గొన్నారు.



## గుడిసెలు వేసుకున్న ప్రతీ నిరుపేదకు పట్టాలు ఇచ్చి ఇల్లుకట్టివ్వాలి..

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**
ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు నిలువ నీడకోసం చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని నిర్బంధంలో అణచాలని చూస్తే ఆగేది లేదని ఆదివారం భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ప్రజలకు పిలుపునిచ్చారు.



మండలంలోని నెల్లుట్ల , పటేల్‌గూడెం శివారులో జరుగుతున్న భూపోరాట సభకు సింగారపు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేయిమంది పేదలు గత పన్నెండు రోజులుగా చేస్తున్న ఇండ్ల స్థలాల పోరాటం న్యాయమైందేనని చెబుతున్న అధికారులు వారిని నిర్బంధంగా అణచివేయాలని చూస్తుండడం ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. పోరాటం చేస్తున్న పేదలు నేరస్తులు కాదని, గత సంవత్సర కాలంగా ఆ భూమిలో ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని వివిధ రకాలుగా ప్రభుత్వ అధికారులను, ప్రజాప్రతినిదులను అనేక రూపాల్లో అడిగారని, విసుగు చెందిన ప్రజలు చివరకు ప్రత్యక్ష పోరాటంలోకి దిగారని అన్నారు. ఇదేమీ రాజ్యాంగ విరుద్ధమైనది కాదని, జీవించే హక్కులో భాగంగా ఉండడానికి ఇల్లు, జాగా కోరడం న్యాయమైందని అన్నారు. ఇలాంటి న్యాయమైన పోరాటాన్ని ఎంత అణచాలని చూస్తే అంత పైకి లేస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వాలు హామీ నిలబెట్టుకోకపోవడం మూలంగానే ప్రజలు ఇలా రోడ్డు ఎక్కాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు గంగాపురం మహేందర్, బొడ్డు కరుణాకర్, పోతుకనూరి ఉపేందర్, గడ్డం యాదగిరి, గుడిశాల రాములు తదితరులతోపాటు వందలాది మంది పేదలు పాల్గొన్నారు.

## సెక్యూరిటీగార్డ్స్ నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవం

**జనగామ టౌన్, డిసెంబరు18 ప్రభాతవార్త :**
జనగామ జిల్లాకేంద్రంలోని గ్రెయిన్ మార్కెట్‌లో వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ జిల్లా సమావేశం ఆదివారం సీఐటీయు జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐటీయు అనుబంధ వ్యవసాయ మార్కెట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల సాంబయ్య, సీఐటీయు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ థర్డ్‌పార్టీ ఏజెన్సీలను రద్దుచేసి మార్కెట్ కమిటీల ద్వారానే సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గత 25సంవత్సరాల నుంచి చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తు సేవ చేస్తున్న సెక్యూరిటీ గార్డులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని కోరారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లాకేంద్రం గౌరవ అధ్యక్షులుగా రాపర్తి రాజు, జనగామ జిల్లా అధ్యక్షులుగా బొట్ల వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా టి.శ్రీనివాస్ (స్టేషన్‌ఘన్‌పూర్), కోశాధికారిగా సర్దార్ సత్యనారాయణ(కొడకండ్ల), ఉపాధ్యక్షులుగా సాదం కుమారస్వామి (జనగామ), లవిశెట్టి రమణ(కొడకండ్ల), సిహెచ్.ఎల్లమ్మ (జనగామ), సహాయ కార్యదర్శులుగా బి.రమేష్(పాలకుర్తి), బి.వెంకన్న(స్టేషన్‌ఘన్‌పూర్), కమిటీ సభ్యులుగా జి.కిషన్, జి.రవీందర్, నిరోష, బి.ప్రవీణ్, సమీనాబేగం, బి.కృష్ణ, బి.వేణు, లక్ష్మయ్య, నవీన్, 25మందితో నూతన జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు సాంబయ్య తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బచ్చన్నపేట, డిసెంబరు18 ప్రభాతవార్త :**
మండలంలోని పోచన్నపేట జడ్పీఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ



సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు అందరు కూడా ఇరవై సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసుకోవడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆనాటి చదువు నేర్పించిన గురువులనుఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు చూపించిన సన్మార్గంలోనే నడిచి ప్రస్తుతం వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతు ఆనంద జీవితాన్ని గడుపుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలోఉపాధ్యాయులు నాగభూషణం, ఐలయ్య, కిషన్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, బాలకుమార్, సరస్వతి పాల్గొనగా విద్యార్థులు ఉమేష్, రవి, కరుణాకర్, భానుచందర్, జ్యోతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమిటీహాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**లింగాలఘణపురం, డిసెంబరు18 ప్రభాతవార్త :**
లింగాలఘణపురం మండలం వడిచర్ల గ్రామంలో నూతనంగా



నిర్మించనున్న కమిటీ హాల్ నిర్మాణంకోసం ఆదివారం ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య జడ్పీటీసీ గుడివంశీ ధర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లతుందని, ఈ ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అలాగే మహిళా సంక్షేమంకోసం ఎంతగానో కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్నహస్తం అందించిన కుందూరు

**కొడకండ్ల, డిసెంబరు18 ప్రభాతవార్త :**



కొడకండ్ల వచ్చే మార్గమధ్యంలో బయ్యన్నవాగు బ్రిడ్జి మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు రాయపర్తి మండలం జగన్నాథపల్లి కొత్త తండాకు చెందిన భార్యభర్తలు గుగులోతు బూలి, బిక్య ద్విచక్రవాహనంపై నుంచి పడిపోవడంతో భార్యభర్తలకు తీవ్రగాయాలై బాధపడుతుండగా అటుగా వెళ్లు తున్న



ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంక టేశ్వర్‌రెడ్డి వెంటనే స్పందించి వారికి వైద్య చికిత్సకోసం హన్మకొండకు తరలించారు. ఇదే మూల మలుపు వద్ద ఇంతకు ముందుకూడా పలువురు ప్రమాదవశాత్తు పడి గాయాల పాలయ్యారని, ఇలాంట సంఘట నలు మరలా పునరావృతం కాకుండా మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయమని ఏఈతో మాట్లాడినట్లు తెలిపారు.




# ధాన్యం కోతపై రైతుల ఆందోళన

**-క్వింటాళ్కు ఎనిమిది కిలోల కోత**

**-నెలలు గడుస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం రాసులు**

**-పట్టించుకోని అధికార యంత్రాంగం**

**-చర్యలు చేపట్టి న్యాయం చేయాలని రైతుల వేడుకోలు**

*మల్హర్‌రావు, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

తరుగు పేరిట క్వాంటాలుకు ఎనిమిది కిలోల కోత విధిస్తారా అంటూ రైతులు పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన వ్యక్తం చేశారు. ఆదివారం మండలకేంద్రమైన తాడిచర్లలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న పిఏసిఎస్ కొనుగోలు సెంటర్ ముందు ఉన్న ప్రధాన రహదారిపై వరి ధాన్యం పారబోసి రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా



రైతులు మాట్లాడుతూ..ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయాలు పెట్టుబడులు పెట్టి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు వెలితే తరుగు పేరిట నిలువునా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనల మేరకు బస్తాకు 40కిలోల 700గ్రాముల తూకం వేయాలనే నిబంధనలు తుంగలో తొక్కి బస్తాకు 42కిలోల చొప్పున నిబంధనలకు విరుద్ధంగా తూకం వేసుకొని అదనంగా తరుగు పేరుతో క్వింటాళ్కు మరో ఎనిమిది కిలోలు మిల్లర్లతో కుమ్మక్కై సెంటర్ నిర్వాహకులు తేమను నిలవునా దోచుకున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ కాంటాలు వాడాలనే నిబంధనలు తుంగలో తొక్కి గొలుసు కాంటాలతో సౌతం రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం పోసి నెలలు గడుస్తున్నా గన్ని బ్యాగుల కొరతతో పడిగాపులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళారుల వ్యవస్థ పోవాలి తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తే దళారుల కంటే అడ్డగోలుగా దోచుకోవడం పరిపాటిగా మారిందన్నారు. ఇక్కడి రైతులు పండించిన ధాన్యాన్ని స్థానికంగా ఉన్న రైస్ మిల్లుల్లోకి తరలించకుండా ఇక్కడి మిల్లరల్లు కొర్రీలు పెడుతున్నారని వరంగల్, నెల్లూరు తదితర పట్టణాలకు తరలిస్తూ దోచుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి తరుగు పేరిట ధాన్యం కోత పెడుతున్న నిర్వాహకులపై చర్యలు తీసుకొని రైతులకు తగు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నారు.

## భక్తాంజనేయ ఆలయ నిర్మాణానికి విరాళం

*కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల భక్తాంజనేయ ఆలయ పునర్నిర్మాణానికి తోట లక్ష్మి-బాపు దంపతులు ఆదివారం రూ.10,116 విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ ప్రకటనలో పేర్కొంది. ఆలయ పునర్నిర్మాణ కమిటీ బాధ్యులు కొట్టె ప్రభాకర్, కొట్టె శ్రీహరి, జక్కు మొగిలి, కొట్టె శంకరయ్య, పసుల రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*కాటారం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ పెద్ది ఆంజనేయులు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## రైతు ప్రాణం తీసిన లారీ

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



కొనుగోలు కేంద్రంలో రైతును లారీ బలిగొన్న సంఘటన మండలంలోని ఇస్సీపేట గ్రామంలోని పిఏసిఎస్ కొనుగోలు కేంద్రంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ జే.శ్రీధర్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన ఇందుర్తి రాజయ్య(57)తన పొలంలో పండిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో అమ్మేందుకు శనివారం ర్నాతి 9గంటల సమయంలో వరి ధాన్యాన్ని తరలించి అక్కడే ధాన్యంపై పడుకున్నాడు, అదే సమయంలో ధాన్యాన్ని తీసుకువెళ్లడానికి కొనుగోలు కేంద్రానికి వచ్చిన లారీ దారి గుండా వెళ్లకుండా, మృతుడు పడుకున్న ధాన్యంపై నుండి డ్రైవర్ లారీని వేగంగా నడపడంతో తల నుజ్జునుజ్జు అయి అక్కడికక్కడే చనిపోయాడని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నేడు శ్రీలక్ష్మీనరసింహ స్వామి లోక కళ్యాణార్థం

*రేగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

ప్రతి నెలలో వచ్చే శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా నేడు ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు శ్రీ సుదర్శన, నరసింహ హోమం 10గంటల నుండి 11గంటల వరకు స్వామివారి అభిషేకం 12గంటల వరకు స్వామివారి కాళ్యాణ కార్యక్రమంలో జరుగుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ మాందాడి అనిత-కర్ణాకర్ రెడ్డి, దేవదాయ ఈఓ బిల్ల శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హజరై హోయంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



## బడుగుల రాజ్యం వస్తేనే బాధలు పోతాయి

**-డా.విశారదన్ మహరాజ్**

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



బడుగుల రాజ్యం వస్తేనే ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీల బాధులు తొలగిపోతాయని, అణగారిన వర్గాలను తెలంగాణ రాజ్య సింహాసనం మీద కూర్చోబెట్టడానికి డిఎస్పి ఆధ్వర్యంలో 10వేల కిలోమీటార్ల స్వరాజ్య పాదయాత్ర చేయడం జరుగుతందని డా.విశారదన్ మహరాజ్ అన్నారు. ఆదివారం స్వరాజ్య పాదయాత్ర మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామానికి చేరుకోగా మెట్టుపల్లి, మొట్లపల్లి, పిడిసిల్లా గ్రామాల్లో యాత్ర కొనసాగింది. ఆయా గ్రామాల్లో డిఎస్పి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి రమేష్, జిల్లా అధ్యక్షుడు రవీందర్, మండల అధ్యక్షుడు జన్నే లక్ష్మణ్, పాదయాత్ర బృంద సభుయలు తదితరులు పాల్గొన్నారు.

## నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి..

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజేందర్**

*రేగొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, లేకపోతే తరిమి తరిమి కొడతామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్ అన్నారు. ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గత శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డిని నోటికి వచ్చినట్లు మాట్లాడినట్లు గుర్తు చేశారు. వెంటనే వారు ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతుబంధు సమన్వయ కమిటీ అధ్యక్షుడు హింగే మహేందర్ జీ, జిల్లా నాయకుఉల మోడెం ఉమేష్ గౌడ్, జెడ్పీటీసీ సాయిని విజయ-ముత్యం, ప్యాక్స్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, మటికి సంతోష్, బండి కిరణ్, రమేష్, కొమ్మరాజు, కొమురయ్య, పాతిపల్లి సంతోష్, మైస భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా ప్యాకెట్లు పట్టివేత

*మొగుళ్లపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండలంలోని పర్లపల్లి గ్రామంలో గుడుంబా ప్యాకెట్లను ఆదివారం పట్టుకున్నట్లు ఎస్ఐ జే.శ్రీధర్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మిరాయాల సమ్మయ్య గుడుంబాను చిన్న చిన్న ప్యాకెట్లలో నింపి తన ఇంటి ముందర విక్రయిస్తున్నాడు. పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు వాహనాన్ని చూసి 7లీటర్ల గుడంబా, 7నగుడంబా ప్యాకెట్లు వదిలి పారిపోగా స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

## శ్రీ ముత్యాలమ్మ జాతర ఉత్సవ కమిటీలు ఎన్నిక

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలిసి ఉన్న గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర మహోత్సవములు 06.02.2023 నుండి 14.02.2023 వరకు తొమ్మిది రోజులపాటు నిర్వహించేందుకు దేవస్థానం కమిటీ నిర్ణయించింది. రెండు సంవత్సరాలకి ఒకసారి వచ్చే జాతరను విజయవంతం చేయుటకు జాతర ఉత్సవ కమిటీలను దేవస్థానం ఛైర్మన్ చుక్క గణేష్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేసి ఎంపిక చేశారు. వివిధ కమిటీలకు ఆర్గనైజర్లను నియమించారు. ఆహ్వాన కమిటీకి కె.సింగరయ్య రెడ్డి, కె.వేణుగోపాల్, అల్లాడి వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీకి దల్లి అప్పాలరెడ్డి, ఎస్‌కె.ఉస్సేన్ అహ్మద్ ప్రచార కమిటీకి బైరెడ్డి సతీష్, పీ.వినోద్, ఫూడ్ కమిటికి కె.నరసింహారావు, లంక ప్రసాద్, దల్లి సతీష్‌రెడ్డి, డోనేషన్ కమిటీ దల్లి వేణుబాబు, సిహెచ్.సాయిబాబు, కల్చరల్ కమిటీ కర్రి శివకుమార్‌లాల్, కే.త్రినాధ్‌రెడ్డి, బి.నరసింహారావు, త్రినాధులు, కె.మల్లురు. డప్పు వాయుధ్యాల కమిటీ కర్రి రవిందర్‌కుమార్, మంగరాజు, రజేష్, యూత్ కమిటీ బొర పవన్‌కుమార్‌రెడ్డి, నాగరాజు, భారత్, శాంతి కమిటీ గొర్స అశోక్, లంక శివ, ఫైర్ కమిటీ పిలక నరేంద్రరెడ్డి, కెల్ల ఫనీకుమార్, కుప్పులి బాణుచందర్, మహిళా కమిటీ శాంతదేవి, రుక్మిణి, కమలదేవి, గజలక్ష్మి, పూజర్ల కమిటీ సారిపల్లి రాంబాబు, బొర సన్యసిరెడ్డి, మామిడి గణేష్, కరుకు వీర్రాజులను వివిధ కమిటీలకు కన్వీనర్‌లుగా గ్రామసభలో ఎంపిక చేశారు. ఫిబ్రవరి 2023లో జరిగే శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేయాలని ఆలయకమిటీ అధ్యక్షులు చుక్క గణేష్‌రెడ్డి, భక్తులకు విజ్ఞప్తి చేశారు.




# అసలు నీవు ఎవరి బినామీవో ప్రకటించు

## ఎంఎల్ఎపై అసత్యపు ఆరోపణలు చేస్తే సహించం



*భూపాలపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

భూపాలపల్లి అభివృద్ది ప్రధాత ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎపై ఆరోపణలు చేస్తున్న వారి రాజకీయ జీవితం నియోజక వర్గ ప్రజలకు బాగా తెలుసని, అసలు వారు ఎవరికి బినామీవో ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో పనికి ఆహార పథకం కింద వచ్చిన వందల లారీల బియ్యంను అమ్ముకోవటం జరిగిందని, సర్పంచ్ నుండి జడ్పీటీసీ వరకు ఎన్నో అవినీతి పనుల చేసిన విషయం ప్రజలకు తెలుసని అన్నారు. ఓ సారి టిడీపీ, రెండవ సారి బీజేపి, మూడవసారి సింహం గుర్తుతో పోటీ చేసిన గండ్ర సత్యనారాయణరావు ఏవరికి బినామి తెలపాలని, ప్రస్తుతం నాల్గవ సారి రేవంత్‌రెడ్డికి బినామినా చెప్పాలని ప్రశ్నించారు. భూపాలపల్లి ఎంఎల్ఎ నిభందనల ప్రకారం, చట్టంకు లోబడి వ్యాపారం చేస్తున్నారని, ప్రభుత్వంకు సైతం పన్నులు చెల్లిస్తున్నారని, నిజాయితిగా కొనసాగుతున్న వారిపై ఆరోపణలు చేయటం సరికాదని అన్నారు. గండ్ర సత్యనారాయణరావుకు చెందిన కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో భూ ఆక్రమణలకు పాల్పడ్డారని, అధికారంలో లేకుంటే ఇంత భూదందా చేసిన నీవు అధికారంలో ఉంటే ఎంత దందా సాగిస్తావని ప్రశ్నించారు. ఎంఎల్ఎగా 2019లో గెలిచిన అనంతరం కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్తకర్తల అభీష్టం మేరకు నియోజక వర్గ అభివృద్ది కోసం టిఆర్ఎస్‌లో చేరి నియోజక వర్గంను ఎంతో అభివృద్ది చేయటం జరిగిందని వివరించారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ఎంఎల్ఎ ముందుండి వారి సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించటం జరిగిందని, భూనిర్వాసితులకు సైతం అండగా నిలబడ్డాడని అన్నారు. నియోజక వర్గంలోని నిరుద్యోగులకు ఉపాది, ఉద్యోగ అవకాశాలను కల్పించటం కోసం ఉచిత కోచింగ్ క్యాంపు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో రైతు బందు జిల్లా కో ఆర్డినేటర్ హింగే మహేందర్, కౌన్సిలర్ కుర్మిల్ల శ్రీనివాస్, రజిత, జుమ్ములాల్, దొంగల అయిలయ్య, నాయకులు వాసాల స్వప్న, బోడ పద్మ, గౌరిపతిశర్మ, తుమ్మేటి రఘోత్తంరెడ్డి, బుర్ర రాజు, మహేందర్, రాపాల రాకేష్, శ్రీకాంత్ పటేల్, చిరంజీవి, కోల రాయమల్లు, దుండ్ర మల్లేష్, మహేందర్, ముత్తు, ప్రేమ్ పాల్గోన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన జీఎస్సార్ అనుచరుడు

*భూపాలపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



భారతీయ రాష్ట్ర సమితి పార్టీలో గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అనుచరుడు గండు రమేష్ ఆదివారం భూపాలపల్లి క్యాంప్ కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో చేరాడు. క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బస్వరాజుపల్లి మాజీ సర్పంచ్ గండు రమేష్ బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువా కప్పి ఎంఎల్ఎ ఆహ్వానించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వరికోతను ప్రారంభించిన భక్తమండలి

*గణపురం, డిసెంబర్ 18, ప్రభాతవార్త*



భద్రాద్రి రామయ్య కోసం గోటి తలంబ్రాల సేకరణలో భాగంగా వేసిన వరి కోత దశకు రాగా ఆదివారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో రామదాసు భక్త మండలి ఆద్వర్యంలో వరి కోతను ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా భద్రాద్రి రామయ్యకు శ్రీరామనవమి సందర్భంగా కోటి గోటి తలంబ్రాలను చెల్పూర్ రామదాసు భక్త మండలి తీసుకుపోవటం ఆనవాయితిగా జరుగుతున్నది. ఇందులో భాగంగా వర్షాకాలంలో వరి నారు వేయగా పొట్ట దశ రావటంతో ఆదివారం భక్త మండలి ఆద్వర్యంలో పూజా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామదాసు తిరుపతి తిరుపతమ్మ, శ్రీపతి శ్రీను, అల్లం అనిల్, అంకిరెడ్డి రవీందర్, దుగ్గిశెట్టి పున్నం, పిన్నింటి శ్రీనివాసరావు, శివనాత్రి వేణు పాల్గోన్నారు.

## ప్రశాంతంగా మెరిట్ స్కాలర్ షిప్ పరీక్ష నిర్వహణ

*భూపాలపల్లి, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మెరిట్ స్కాలర్‌షిప్ కోసం 374 మంది ధరఖాస్తు చేసుకోటా 367 మంది హాజరైనట్లు జిల్లా విద్యా శాఖ అధికారి ఎం రాజేందర్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి జుమ్మునాయక్ తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపాలపల్లిలో ఈ పరీక్షలు నిర్వహించామన్నారు. ఎంపికైన వారికి 9 నుండి 12వ తరగతి వరకు ప్రతి ఏటా రూ. 12 వేల చొప్పున స్కాలర్‌షిప్ అభిస్తుందని తెలిపారు.



# నేడు భద్రాద్రి స్వచ్ఛందబంద్

## -అఖిలపక్షం పిలుపు

*భద్రాచలం,ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో నెంబర్ 45కు నిరసనగా భద్రాచలం పట్టణం నేడు స్వచ్ఛంద బంద్‌కు పూనుకుంది. భద్రాచలంను మూడు ముక్కలుగా విడకొట్టవద్దని, ఒకే భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీగానే పరిగణించాలని పట్టణ వాసులు కోరుకుంటున్నారు. ఈ మేరకు అఖిలపక్షం కూడా జీవో నెంబర్ 45ను తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్, సీపీఐ, సీపీయం,బిజేపీల ఆధ్వర్యంలో నేడు భద్రాద్రి స్వచ్ఛందబంద్‌కై పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర విభజనలో 5 పంచాయతీలు ఆంధ్రలో విలీనం అయ్యాయని, అవి ఇప్పటివరకు ఎన్ని పోరాటాలు చేసిన మళ్ళీ తెలంగాణలో విలీనం చేయలేని రాష్ట్ర ప్రభుత్వం మళ్ళీ భద్రాచలంను ముక్కలు చేసి కక్ష్య సాధింపు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భద్రాచలం ప్రజలు మేజర్ ఉమ్మడి గ్రామపంచాయతీగానే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలు విరుద్ధంగా భద్రాచలం కేంద్రాన్ని మూడు ముక్కులు చేయటం సరికాదన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్. 45ని తక్షణమే ఉపసంహరించుకొని భద్రాచలంను యదాతదంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. విభజనను నిరసిస్తూ సోమవారం జరిగే భద్రాచలం బంద్‌కు పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని స్థానిక ఎమ్మెల్యే పొదెం వీరయ్య, సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, సీపీయం, బిజేపీ నాయకులు అన్నారు.

# గొడవలు, అల్లర్లకు పాల్పడితే రౌడీషీట్ నమోదు చేస్తాం

## - కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు

*కొత్తగూడెం క్రైం, డిసెంబర్ 18 - ప్రభాతవార్త:*



పట్టణంలో ఎవరైనా గొడవలు, అల్లర్లకు పాల్పడితే కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు, రౌడీషీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు అన్నారు. శనివారం కొత్తగూడెం బస్టాండ్‌లో జరిగిన గొడవపై ఆయన వివరాలు వెల్లడించారు. శనివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో హౌసింగ్‌బోర్డు రాందాస్‌తండాకు చెందిన మాలోత్ సంతోష్‌కుమార్, భూక్యా సందీప్‌కుమార్, మాలోత్ సాయిప్రకాష్, సర్వారం గోపాతండాకు చెందిన బానోత్ చరణ్ అనే నలుగురు యువకులు మద్యాహ్నాం సమయంలో తమ స్నేహితుడి పుట్టిన రోజు సందర్భంగా నవభారత్ వెళ్లి మద్యం సేవించి కొత్తగూడెం వచ్చి చుంచుపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్దకు వెళ్లగా అక్కడ కొంతమంది విద్యార్థులు నిలబడి ఉండగా భూక్యా సందీప్‌కుమార్ అనే వ్యక్తి తాగిన మైకంలో వారిని అక్కడెందుకు నిలబడి ఉన్నారని అకారణంగా గొడవపడ్డాడు. దీంతో విద్యార్థులు అక్కడి నుంచి బస్టాండ్ వైపు వెళ్లిపోయారు. అనంతరం సంతోష్‌కుమార్ తన చెల్లెలిని రిసీవ్ చేసుకోవడం గురించి వీరు నలుగురు కలిసి కొత్తగూడెం బస్టాండ్‌కు వెళ్లగా అక్కడ ఇంతకు ముందు గొడవపడిన విద్యార్థులను చూసి భూక్యా సందీప్‌కుమార్, మాలోత్ సాయిప్రకాష్, బొడ్డాలు తాగిన మైకంలో మరలా వారితో గొడవ పడ్డారు. సాయికుమార్ రాయి తీసి వారిని కొట్టబోగా మాలోత్ సంతోష్‌కుమార్ గొడవ వద్దని అడ్డువెళ్లగా ఆ రాయి సంతోష్‌కుమార్ తలకు తగిలి రక్తగాయం అయింది. తాగిన మైకంలో స్నేహితుల మధ్య గొడవ జరిగిందని, సంతోష్‌కుమార్ ఫిర్యాదు మేరకు సందీప్‌కుమార్, సాయిప్రకాష్, బొడ్డాలపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు చెప్పారు.

# కన్నుల పండుగలా బంజార క్రిస్మస్ వేడుకలు

**- దివ్యాంగులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతి సంవత్సరం డిసెంబర్ 1 నుండి 25 వరకు క్రిస్మస్ వేడుకలను ఆయా చర్చిలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. ఈ క్రమంలోనే ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం మేరీమాత (ఏసుగుట్ట) చర్చి ఫాదర్ పీటర్ ఆధ్వర్యంలో బంజార క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఖాజీపేట ఫాతిమా పీఠాధిపతి ఉడుముల బాలలు హాజరై బంజార క్రిస్మస్ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దివ్యాంగులకు ఆర్థిక సాయం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కొన్ని సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తూ ప్రత్యేక నిధులను కేటాయించి నిరుపేదలైన భక్తులకు క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పండుగ సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫాతిమా విచారణ గురువు ఫాదర్ సైమాన్, ఫాతిమా హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా జ్యోతి, వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్ నాయక్, ఫాదర్లు సబాస్టిన్, ప్రకాష్, శ్రావణ్ కుమార్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వాకింగ్ చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**- మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి**

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతిరోజు ఉదయం వాకింగ్ చేయడం వల్ల శారీరక సామర్థ్యం, రోగనిరోధక శక్తి పెరుగడంతో పాటు మానసిక ఒత్తిడిని జయించవచ్చని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకింగ్ చేయడం వల్ల ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని, మధుమేహం, గుండె జబ్బులు రాకుండా కాపాడు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డా॥ దేవిరెడ్డి, సంఘ కార్యదర్శి సోమ గోవర్ధన్, కోశాధికారి సాధు మహిపాల్ రెడ్డి, నాయకులు నల్లు సుధాకర్ రెడ్డి, పాలబిందెల మల్లయ్య, కారబోయిన శ్రీనివాస్, తండ సదానందం, దాసరి ప్రసాద్, మంగళంపల్లి కన్న, అశోక్, తెల్లబోయిన లక్ష్మయ్య, తప్పెట్ల వెంకన్న, నక్క నాగార్జున, శేఖర్, మార్కండేయులు, ఎర్రబెల్లి కుమార్, దామోదర శర్మ, బాలక్రిష్ణ, శ్యాంకుమార్, పాల్గొన్నారు.



# మహిళల హక్కులు పోరాటాల ద్వారానే సాధ్యం

**- ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

సమాజంలో మహిళలపై జరుగుతున్న అనేక సంఘటనలతో పాటు హక్కుల సాధన కోసం పోరాటాలే మార్గమని ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి. సంధ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనవరి 28, 29 ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మహిళల హక్కుల పరిరక్షణ కోసం, కుల వర్గ జాతి వివక్షత కొరకు నిరంతరం పోరాడాలన్నారు. రాష్ట్రంలో బలమైన మహిళా సంఘంగా గుర్తింపు పొందిన ప్రగతిశీల మహిళా సంఘం అని, నిర్మాణ మహా సభలను జరుపుకోవడమన్నారు. ఆకాశంలో సగం, సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలకు హక్కు కల్పించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. సుభద్ర, నిర్మల, సరళ, ఊకె పద్మ, నాగబోయిన నర్సక్క, జాడ ఐలమ్మ, రాములమ్మ, కల్పన, చిన్నం లక్ష్మి, పొన్నం రమ, బట్టు బిన్నమ్మ, భద్రక్క, కోటమ్మ, నాగవాణి, శారాద, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, కొమిరె ఉప్పలయ్య, రాచకొండ ఉపేందర్, విష్ణువర్ధన్, విద్యాసాగర్, ఎస్కె, మీర, సువర్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, మురళికృష్ణ, శ్రీశైలం, బోనగిరి మధు, విజయ్, సంపత్, బాలకృష్ణ, పాల్గొన్నారు.



# అసౌకర్యాల నడుమ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు

**- క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్, వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ రంగంలో క్రీడా రంగానికి ప్రత్యేక విభాగం ఉంటుందని ఎంతోమందికి ఉద్యోగావకాశాలు కూడా రావడం జరిగిందన్నారు. విద్యార్థులు, క్రీడాకారులు పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని అందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ అధ్యక్షులు స్టాన్లీ జోన్స్, కార్యదర్శి సారంగపాణి, జాయింట్ సెక్రటరీ బాస నాగమణి, ఉపాధ్యక్షులు పైండ్ల సుదర్శన్, చిదిరాల శరత్, శివ, భద్రం, క్రీడాకారులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కనీస మద్దతుపై పార్లమెంటులో చట్టం తేవాలి

**- అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

రైతాంగం పండించిన పంటలన్నింటికీ స్వామినాథన్ కమీషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి పార్లమెంటులో వెంటనే చట్టం చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఈ నెల 20 నుండి 27 వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో నిర్వహించే ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరుగుతున్న పార్లమెంటు సమావేశాలలో కనీస మద్దతు ధర చట్టం తెచ్చి రైతాంగానికి పంట రుణ మాఫీని అమలు చేయాలని 60 సం॥లు దాటిన రైతులకు వృద్ధాప్య ఫించన్ 5 వేలు ఇవ్వాలన్నారు. పోడు భూములకు పట్టాలిస్తానన్న ముఖ్యమంత్రి హామీని అములు కాలేదని, వెంటనే పోడు రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనెం ప్రభాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు ముంజంపల్లి వీరన్న, నాయకులు కుమార్, నరేష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

*మరిపెడ, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధికి అధిక ప్రాధాన్యనిస్తూ అందుకనుగుణంగా నిధులు కేటాయిస్తూ గ్రామాలు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన నివాస గృహంలో మాట్లాడుతూ 500 జనాభా కలిగిన గిరిజన తండాలు గ్రామ పంచాయితీలుగా ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. మండలంలోని చింతలగడ్డ తండ, కోట్యా తండ, మూలమర్రి తండ, స్టేజి తండ, వెంకటతండ, పాముబండతండ, డిఎస్ఆర్ జెండాల తండ, గిరిపురం, అజ్మీరా తండ, పీర్య తండ, యలమంచిలి తండ, లచ్చ తండ గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఒక్కొక్క గ్రామ పంచాయితీకి నిధులు 2 కోట్ల 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూతన గ్రామ పంచాయితీలకు నూతన భవన నిర్మాణానికి ఎంతో కృషి చేసిన రాష్ట్ర మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్‌లకు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాజు, రెడ్డి, నెహ్రూ, తేజానాయక్, పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేటు లేని వాహనాలపై నిఘా

**- ప్రజలు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి**

**- డిఎస్పీ పంతాటి సదయ్య**

*మహబూబాబాద్, డిసెంబర్ 18, ప్రభాతవార్త:*

ప్రతి రోజు నెంబర్ ప్లేటు లేని వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేయడం జరుగుతుందని డిఎస్పీ పంతాటి సదయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నెంబర్ లేని వాహనాల మీద కొందరు నేరస్తులు తిరుగుతూ నేరాలు చేస్తూ తప్పించుకుంటున్నారని ఇలాంటి నేరాలను అరికట్టడానికి ఈ నెలాఖరు దాకా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. నెంబరు లేని వాహనాన్ని జప్తు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తీసుకురావాలని నెంబరు ప్లేటు రాయించి వదిలిపెట్టాలన్నారు. ఇదంతా ఒకరిద్దరి బాధ్యత కాదని వాహనాల తనిఖీలో భాగంగా మాత్రమే ఇలాంటి కార్యక్రమం చేపట్టడం జరుగు తుందని, హోంగార్డు స్థాయి నుండి డిఎస్పీ స్థాయి వరకు అందరూ ప్రత్యేకంగా పాల్గొం టారని తెలిపారు. 2023 సంవత్స రంలో మహ బూబా బాద్ డివిజన్‌లో నెంబరు ప్లేటు లేని వాహనాలు ఉండ కూడద న్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించి తమ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు వాటిల్లకుండా చూసుకోవాలన్నారు.





# ఉపాద్యాయుల సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుంది

*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*

ఉపాద్యాయ రంగం ఎదుర్కోంటున్న సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ నిరంతరం బాధ్యతాయుతంగా కృషి చేస్తుందని ఉపాద్యాయ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వర్తకసంఘం భవన్‌లో నాగటి నారాయణ ప్రాంగణంలో మురళి అద్యక్షతన ఏర్పాటు చేసిన యుటిఎఫ్ జిల్లా4వ మహాసభలో ఆఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వరంగాలను సక్రమంగా నడిపి సామాన్యప్రజలకు ప్రయోజనకరంగా ఉపయోగించాల్సింది పోయి కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు కార్పోరేట్‌శక్తులకు వేలకోట్ల రూపాయలను రాయితీ ఇస్తుందన్నారు. నిధులు విడుదల చేసి ప్రభుత్వ రంగ విద్యను పటిష్టపరచకుండా సమాన్యులకు అందని ఖరీదైన విద్యను చట్టబద్దత కల్పించడ కోసమే నూతన విద్యావిధానం అమలుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. నాణ్యమైన విద్య అందించడానికి కావాల్సిన ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయులను భర్తి చేయకుండా ఎలాఅందుతుందని ఆయన ప్రశ్నించారు. అటు ప్రభుత్వ రంగాలు సింగరేణి, రైల్వే రంగాలు ఒక్కొక్కటిని ప్రవేటు పరం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యూలర్ చేసి పిఆర్‌సిని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. సంఘాన్ని మరింత బలోపేతానికి కృషి చేస్తు సిపిఎస్ రద్దుకు విస్తృతంగా ప్రజల్లో ప్రచారం చేయాలని, భవిష్యత్‌లో యుటిఎఫ్ ఆద్వర్యంలో నిర్వహించే ఆందళనలో కార్యకర్తలు విధిగా పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి సామమల్లారెడ్డి, ఉపాద్యక్షురాలు సిహెచ్ దుర్గా భవాని, శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.యాకూబ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, జి.భద్రునాయక్, మండల అద్యక్షులు మాచర్ల సుందర్‌కుమార్, నాయకులు శివరాం ప్రసాద్, భాస్కరరావు, రాజేశ్వరీ, సుశీల, టిటిఎఫ్, ఎటిఎఫ్ రాష్ట్రనాయకులు మాళోత్ శివనాయక్, మోకాళ్ళ రాంచంద్రు, తదితరులున్నారు.




# రెగ్యూలరైజ్ జీఓ విడుదల చేయించడానికి కృషిచేయాలి

*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*

ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకుల రెగ్యూలరైజ్ జిఓను ప్రభుత్వం విడుదల చేయడానికి తమవంతు కృషి చేయాలని కాంట్రాక్టు అద్యాపకుల అసోసియేషన్-475 వినతిపత్రంలో కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన యుటిఎఫ్ జిల్లా మహాసభల్లో పాల్గొన్న ఉపాద్యాయ ఎమ్మెల్సి అలుగుబెల్లి నర్సిరెడ్డిని అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి వేముల రవీందర్ ఆద్వర్యంలో అద్యాపకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందించి మాట్లాడారు. యేండ్ల తరబడి ప్రభుత్వ కళాశాలలో అరకొర జీతాలతో పనిచేస్తు ఆర్ధికంగా ఇబ్బందులు ఎర్కోంటు కుటుంబాలను పోషించుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలలో కాంట్రాక్టు అద్యాపకులను రెగ్యూలరైజ్ చేస్తు జీఓను జారిచేస్తామని ప్రభుత్వం ప్రకటించి నెలలు గడుస్తున్నాయన్నారు. రెగ్యూలర్ అద్యాపకులుగా కాకుండానే యేండ్ల తరబడి పనిచేస్తు నిరాశతో విరమణ పొందుతున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. జీఓ జారిచేయకపోవడంతో యేండ్ల తరబడి పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకులకు అన్యాయం జరుగుతందని, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అద్యాపకులను రెగ్యూలరైజ్ చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి వెంటనే జీఓను జారిచేయడానికి తమవంతు కృషి చేయాలని కోరారు. వినతి కార్యక్రమంలో కాంట్రాక్టు అద్యాపకులు గొడుగు సోమన్న, యు.శ్రీనివాసరావు, స్రవంతి, తదితరులున్నారు.



# 5వరోజుకు చేరుకున్న సివిల్ సప్లై కార్మికుల సమ్మె

*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*

సివిల్‌సప్లై, జిసిసి హమాలీ కార్మిక సంఘాల జెఎసి రాష్ట్ర పిలుపులో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తు స్థానిక గోదా ం ముందు సివిల్ సప్లై కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 5వరోజుకు చేరుకుంది. సమ్మె సిఐటియు మండల కన్వినర్ కందునూరి శ్రీనివాస్ శిభిరాన్ని సందర్శించి మాట్లాడారు. గత 5రోజులుగా హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మె ప్రభుత్వానికి పట్టదాని ఆయన ప్రశ్నించారు. నిత్యం ప్రజలకు నిత్యవసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా సప్లై చేయడంలో హమాలీ పాత్ర వెలకట్టలేదన్నారు. ఎగుమతి, దిగుమతి ధరలను పెంచుతామని ప్రభుత్వం ప్రకటించి సంవత్సరాలు గడుస్తున్నా నేటికి అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాద్యక్షులు అంబటి వీరస్వామి, నాయకులు వంగూరి ఇస్తారి, ముత్తయ్య, రమేష్, నగేష్, అంజి, సునిల్, నరేష్, ప్రసాద్, తదితరులున్నారు.



# పర్యాటక స్థలంగా మార్చే నిర్ణయాన్ని విరమించుకోవాలి

*గార్ల, డిసెంబర్18 ప్రభాతవార్త:*

ఝార్ఖండ్ రాష్ట్రంలోని శాశ్వత తీర్థస్థలం సమ్మెద్ శిఖర్జీ పవిత్రస్థలాన్ని పర్యాటక స్థలంగా మార్పుకు కేంద్ర వన సంచాలక విభాగం తీసుకోనున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని మండల కేంద్రంలోని జైనమతస్తులు డిమాండ్ చేశారు. పర్యాటక స్థలంగా మార్చాలని ప్రతిపాదనను నిరసిస్తు ఆదివారం మండల కేంద్రంలో జైనమతస్తులు ప్రధాన పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు జైనమతానికి చెందిన 20తీర్థంకరులు, అనంతానంత మునులు ఝార్ఖండ్ రాష్ట్రంలోని శాశ్వత తీర్థమైన సమ్మెద్‌శిఖర్జీ నుండి మోక్షం పొందారన్నారు. ఇటివంటి పుణ్యపవిత్ర క్షేత్రాన్ని అలానే కొనసాగించాలని పర్యాటక స్థలంగా మార్చాలని పూనుకోవడం సరికాదన్నారు. తక్షణం తీసుకున్న నిర్ణయాన్ని విరమించుకొని ప్రతిపాదనలు వెనక్కితీసుకోవాలని కేంద్ర వనసంచాలక విభాన్ని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జైనమతస్తులు మహవీర్‌జైన్, రావూక విమల్‌కుమార్‌జైన్, విపుల్‌జైన్, పదంజైన్, నితిన్‌జైన్, ఉషజైన్, శోభజైన్, తదితరులున్నారు.



# పోలీసుల అదుపులో మట్టి ట్రాక్టర్లు

*రఘునాథపల్లి, డిసెంబరు18 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలకేంద్రంలోని బాణాజీపేట శివారులోగల విజయ్‌సింగ్ వ్యవసాయ క్షేత్రం నుంచి రఘునాథపల్లికి జేసీబీ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా మట్టి తరలిస్తుండగా స్థానికులు గమనించి డయల్ 100కు సమాచారం ఇచ్చారని, వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లగా రెండు ట్రాక్టర్లు దొరికాయని, జేసీబీతోపాటు మిగతా ట్రాక్టర్లు పరారయ్యాయని, విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# తొర్రూరు వార్త

# ప్రథమ వర్దంతిలో ఘననివాళ్ళు

*నెల్లికుదురు, డిసెంబర్ 18, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన కాంగ్రేస్‌పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకన్న తల్లి పులి అచ్చమ్మకు ఆదివారం ప్రథమ వర్దంతిని ఆయన స్వగృహంలో నిర్వహించగా, కాంగ్రేస్‌పార్టీ మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లతోపాటు జిల్లా, మండల నాయకులు పాల్గొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో సలుగు పూర్ణచందర్, చిలుకూరి వెంకటేశ్వర్లు, కుమ్మరికుంట్ల మౌనేందర్, ఆకుల కోంరెల్లీ, మల్లేష్, మద్ది సత్తయ్య, ఆకుల సోమయ్య, కిషన్‌నాయక్, రవినాయక్, లోకేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రంజిత్‌రెడ్డి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు18 ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండల బీఆర్ఎస్ కోఆర్డినేటర్‌గా పోలేపెల్లి రంజిత్‌రెడ్డి రెండోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం రంజిత్‌రెడ్డి ఎమ్మెల్యే రాజయ్యను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య రంజిత్‌రెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన స్థానిక ఎమ్మెల్యేకు సహకరించిన ప్రతీ ఒక్కరికి రంజిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య రమేష్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ రాజన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంను కలిసిన చింతల రాజు

*జఫర్‌గడ్, డిసెంబరు18 ప్రభాతవార్త :*

జఫర్‌గడ్ మండలకేంద్రానికి చెందిన టీఆర్ఎస్‌పార్టీ జిల్లా నాయకులు చింతల రాజు సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్‌పార్టీ జాతీయ కార్యాలయం ప్రారంభించిన శుభసందర్భంగా సీఎం కేసీఆర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పురోభివృద్ధికోసం కృషిచేస్తానని అన్నారు.



## దివ్యాంగుల కేటగిరిలో జూనియర్ లెక్చరర్ల అర్హత పెంచాలి

### - ప్రైవేట్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, (ప్రభాతవార్త):*
ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ల నియామకపు నోటిఫికేషన్‌లో ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగుల కేటగిరిలలో



జూనియర్ లెక్చరర్ అర్హతకు సంబంధించి వయోపరిమితిని 52 వరకు పెంచాలని తెలంగాణ (కాకతీయ) ప్రైవేట్ కళాశాల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సంకెపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జనార్దన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సం॥ల నుండి జూనియర్ లెక్చరర్ల నియామకం మెగా నోటిఫికేషన్‌ను విడుదల చేయకపోవడం వలన సుమారు లక్షల మంది వయో పరిమితి కోల్పోయారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని వయోపరిమితి పెంచాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మగాని ప్రమోద్, ధరావత్ హరిలాల్, వెంకటేశ్వర్లు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ విద్యాలయ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 18, (ప్రభాతవార్త):*
జిల్లా కేంద్రంలో అచ్చ శ్రీనివాస్ కన్వెన్షన్ హాల్లో శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ



సందర్భంగా శ్రీరామకృష్ణ విద్యాలయం వ్యవస్థాపకులు స్వర్గీయ గుండోజు విశ్వనాథం చిత్రపటానికి కరస్పాండెంట్ గుండోజు దేవేందర్ పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు పాదపూజ చేసి భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆనాడు విలువలతో కూడిన విద్య లభించింది. నేటి తరం విద్యార్థులకు విద్య అందడం లేదన్నారు. అనంతరం గురువులను శాలువాతో సత్కరించి షీల్డు, బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్, కృష్ణమాచారి, రాజేశ్వర్, జోన్స్, జగన్‌మోహన్ రెడ్డి, గౌస్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ప్రయాణీకులను గమ్యం చేర్చాలి

### - తొర్రూరు డిఎస్పీ రఘు

*దంతాలపల్లి, డిసెంబర్ 18, (ప్రభాతవార్త):*
ఇటీవల వివిధ ప్రాంతాలలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ఇలాంటి సమయంలో ఆటో డ్రైవర్లతో పాటు ఇతర వాహనదారులు ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యాలకు చేర్చాలని తొర్రూరు డిఎస్పీ రఘు ఆదివారం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాలులో రోడ్డు ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు ఎస్సై జగదీష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలని వాహనాలను నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడకూడదని, మద్యం సేవించి ప్రయాణం చేయవద్దన్నారు. ప్రతి వాహనానికి ఇన్సూరెన్సు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించవద్దని సూచించారు. ఈ సదస్సులో తొర్రూరు సిఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, ఆటోడ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్లు లేని వాహనాలు జప్తు చేస్తాం

గూడూరు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)
నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే ఏ వాహనాన్నయినా సీజ్ చేసి స్టేషన్‌కు తరలిస్తామని ఎస్ఐ సతీష్‌గౌడ్ తెలిపారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్య నెంబర్ ప్లేట్లు లేని వాహనాల మీద కొందరు నేరస్తులు తిరుగుతూ నేరాలకు పాల్పడుతూ తప్పించుకు తిరుగుతున్నారని అన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌కు ప్రజలు సహకరించాలన్నారు. నంబర్‌ప్లేటు లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేస్తే ఎవరు కూడా పైరవీలకు రావద్దని, సీజ్ చేసిన వాహనాలకు నంబర్లు రాయించి తిరిగి వదిలేస్తామని ఎస్ఐ తెలిపారు.

## అవి ప్లాస్టిక్ బియ్యం కాదు

*గూడూరు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)*
ప్రజాపంపిణీ బియ్యంలో పోషకాలతో కూడిన బియ్యం కలిపి వస్తున్నాయని, వాటిని లబ్దిదారులు ప్లాస్టిక్ బియ్యంగా అపోహపడుతున్నారని, అవి ప్లాస్టిక్ బియ్యం ఎంతమాత్రం కావని గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్ తెలిపారు. రేషన్ బియ్యంలో ఐరన్, ఫోలిక్ ఆసిడ్, విటమి బి12 వంటి పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ కేర్నల్స్ బియ్యం కలిపి సరఫరా చేస్తున్నారని తెలిపారు. రేషన్ లబ్దిదారులు ఈ విశయాన్ని గమనించి సహకరించాలని తహసిల్దార్ కోరారు.

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఎంపీపి గుగులోతు అరుణ

*మరిపెడ, డిసెంబర్ 18, (ప్రభాతవార్త):*
ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపి గుగు



లోతు అరుణ అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి, పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈసీజీ, బిపి, షుగర్ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. డబ్బుకే ప్రాధాన్యతనిచ్చే ఈ కాలంలో పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి జనరల్ మేనేజర్ బాబురెడ్డి, పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతుకు ఆర్థిక చేయూత

*చొప్పదండి (ప్రభాతవార్త):*
మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన కౌలు రైతు అట్ల కనుకయ్య అప్పుల బాధ తలాలేక ఆత్మహత్య చేసుకోగా అదే గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2003-04 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన మిత్రులు కుటుంబ సభ్యులను పరామర్శించి 25వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మిత్ర బృందం సభ్యులు పాల్గొన్నారు.




## సిడిపి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

*గూడూరు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)*
గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో సిడిపి నిధులతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ నూనావత్



రమేష్‌నాయక్, జెడ్పీ కోప్షన్ సభ్యుడు ఎండి కాసింలు ఆదివారం ప్రారంభించారు. ఇటీవల మండలంలోని మండల ప్రాదేశిక నియోజకవర్గాలకు సిడిపి కింద మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పలు సిసి రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన విశయం తెలిసిందే. ఇందులో భాగంగా చంద్రుగూడెంలోని సిరి ఫంక్షన్‌హాల్ ప్రాంతంలో సిడి రోడ్డు నిర్మాణం కొరకు రూ.5 లక్షల సిడిపి నిధులు మంజూరు చేసారు. ఈమేరకు ఆదివారం ఈ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, పెసా కార్యదర్శి ఐలబోయిన సమ్మక్క, వార్డుమెంబర్ కొమ్మాలు, వల్లెపు శ్రీనివాస్‌లతో పాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మంచు కమ్మేసింది

*గూడూరు, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)*
మార్గశిరం వచ్చేసింది...మంచు కురిసేసింది...అన్నట్టుగా వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు సంభవించాయి. సహజంగా సంక్రాంతి ముందు చలి



ఉదృతి పెరగడంతో పాటు తరచుగా పొగమంచు కూడా కప్పుకోవడం చూస్తుంటాం. ఈ సంవత్సరం వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండగా అదే స్థాయిలో చలి తీవ్రతను కూడా ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు ఏకంగా దట్టంగా పొగమంచు కమ్మే పరిస్థితులు కూడా వచ్చేసాయి. గూడూరులో ఆదివారం ఉదయం ఈ పరిస్థితి చోటు చేసుకుంది. తెల్లవారే సరికే దట్టమైన పొగమంచు కమ్ముకొని దారులు కనిపించని విధంగా మారిపోయింది. దీని వల్ల రోడ్లపై వెళ్లే వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉదయం 8 గంటల వరకు కూడా పొగమంచు కప్పుకొని ఉండడంతో రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి.

## బావిలోకి దూకి యువతి ఆత్మహత్య

*కేసముద్రం, డిసెంబర్ 18, (ప్రభాతవార్త)*
బావిలోకి దూకి ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో జరిగింది. ఎస్ఐ రమేష్‌బాబు తెలిపిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు గ్రామానికి చెందిన వేముల హిమబిందు (22) అనే యువతి రెండు రోజుల క్రితం తాళ్లపూసపల్లి గ్రామంలో ఉన్న తన అమ్మమ్మ ఇంటికి వచ్చింది. కాగా ఈనెల 17న ఈ యువతి మేనమామ ఎల్లయ్య, పెద్దమ్మ కొడుకు శ్రీనులు ఘర్షణ పడుతున్న క్రమంలో వారిని వారించే ప్రయత్నం చేసింది. వరసకు అన్నయ్య అయిన శ్రీను తనకు అడ్డొచ్చిన హిమబిందును దుర్భాషలాడి ఆమెపై చేయి చేసుకున్నాడు. ఈ అవమానంతో మనస్తాపానికి గురై అక్కడి నుండి తన మేనమామ సోమయ్య ఇంటికి వెళ్లి ఆ రాత్రి అక్కడే పడుకుంది. తెల్లవారే సరికి హిమబిందు కనిపించకపోవడంతో ఆ ప్రాంతమంతా గాలించగా బావిలో శవంగా కనిపించింది. మనస్తాపానికి గురైన హిమబిందు అదే రాత్రి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. శ్రీను కారణంగానే తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని హిమబిందు తల్లిదండ్రులు వేముల వెంకటేశ్వర్లు, మంగమ్మలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శ్రీనుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ హరిహర పుత్రునికి పడిపూజ మహోత్సవం

**◆ అయ్యప్ప నామస్మరణతో పంచామృత అభిషేకాలు ◆ పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు, స్థానిక కార్పొరేటర్ దంపతులు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతుల ఆధ్వర్యంలో పిన్నవారి వీధిలో గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి, స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ దంపతులు కలిసి అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించగా అయ్యప్ప నామ స్మరణలతో భక్తి పారవశ్యంలో అయ్యప్ప స్వాములు భజనలు, పాటలతో ప్రాంగణం దద్దరిల్లింది. అనంతరం అయ్యప్ప స్వాములకు పలు రకాల పిండి వంటలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గందె కల్పన నవీన్ గుప్తా మాట్లాడుతూ



ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వేడుకున్నామన్నారు.



అలాగే అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఇంత వైభవంగా జరగడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అలాగే గురుస్వాములు, అయ్యప్ప స్వాములకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు సుమన్ శర్మ, కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణ సుధాకర్, చింతాకుల అనిల్ కుమార్, పోశాల పద్మ స్వామి గౌడ్, రాష్ట్ర నాయకులుచింతాకుల సునీల్ కుమార్, గురుస్వాములు, ముఖ్యనాయకులు కొలిపాక శ్రీనాథ్, ఆకుతోట సంజు, దయాసాగర్, సంతోష్‌గౌడ్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన తూర్పు ఎమ్మెల్యే నరేందర్







**మోడల్ సిటీగా వరంగల్ తూర్పు**

ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహ మహోత్సవాలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరిస్తున్న జననేత వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరంగల్ చౌరస్తాలోని జేపీఎన్ రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆస్పత్రి ప్రారంభోత్సవం, దళిత బంధుల ద్వారా మంజూరైన యూనిట్లను ప్రారంభించడంతో పాటు అనంతరం తూర్పులో జరిగిన పలు వివాహ మహోత్సవాలకు వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి వధూవరులకు పట్టు వస్త్రాలను బహూకరించి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు ఆకుతోట తేజస్విని శిరీష్, భోగి సువర్ణ సురేష్, బీఆర్ఎస్ నాయకులు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక



నెక్కొండ, డిసెంబర్ 18, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ ఆర్డీఎఫ్ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు టార్గెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయి టార్గెట్ బాల్ పోటీలను ఆదివారం నర్సంపేటలోని మినీ స్టేడియంలో నిర్వహించగా ఎల్.నవ్య, ఎం,రాజశ్రీ,ఎ.అర్వింద్, ఎ.ఉదయ్‌కుమార్, పోటీల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆర్డీఎఫ్ యాజమాన్యం తెలియజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం కే.శ్రీనివాసులు, కోఆర్డినేటర్, ఆర్.బాబు, ఇన్‌చార్జి. కే. రవి, ఫిజికల్, ఎడ్యుకేషన్, టీచర్ జాటోతు నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రం దుమ్మెత్తి పోస్తుంది



**◆ రోడ్డు మంజూరి అయిందంటూ అంతా హడావుడి ◆ నిత్యం ప్రయాణికుల ఇబ్బందులు ◆ లేస్తున్న దుమ్ముతో స్థానికుల పరేషాన్ ◆ రోడ్డు విస్తరణపై లోపించిన చిత్తశుద్ధి**

చెన్నారావుపేట, డిసెంబర్ 18, ప్రభాతవార్త

ఇరు వైపుల మురుగు కాల్వలు, పచ్చని చెట్లు, విశాలమైన రహదారితో ఆదర్శనంగా నిలుస్తూ కలకలలాడాల్సిన మండల కేంద్రం అందుకు బిన్నంగా నిత్యం నలు వైపుల దుమ్మెత్తి పోస్తుంది. ఒక వైపే కాకుండా చెన్నారావుపేట నలు వైపులా ఇదే దుస్థితి నెలకొనడంతో ప్రయాణికుల ఇక్కట్లతో పాటు స్థానికులు ఊపిరి పీల్చుకోలేక నిత్యం దుమ్ముతోనే సహజీవనం చేయాల్సిన దుస్థితి నెలకొంది.

మంజూరైందంటూ అంతా హడావుడి....

కాగా మండల కేంద్రాన్ని ఆదర్శంగా ఉంచాలనే లక్ష్యంతో రోడ్డు మంజూరి అయిందంటూ గతంలో అంతా హడావుడి చేశారు. ధ్వంసమైన రోడ్డును తొలగించి అక్కడక్కడ కంకర పోసి మేడిపండు చందంలాగా ఇదిగో వచ్చే అదిగో వచ్చే అంటూ ఆర్భాటం చేసిన ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు మొకం చాటేశారు. దీంతో సుమారు ఏడాది కాలంగా రోడ్డు అధ్వాన్నంగా మారిపోయింది. నిత్యం వాహనాల రద్దీ....

కాగా నర్సంపేట, చెన్నారావుపేట మీదుగా నెక్కొండ మార్గంలో నిత్యం వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. చెన్నారావుపేట మీదుగానే నెక్కొండ తొర్రూరు, పాపయ్యపేట, ఉప్పరపల్లి, నాగారం, ఎల్లాయిగూడెం గ్రామాల్లో ఆర్టీసి బస్సులతో పాటు వివిధ పాఠశాలల బస్సులు ప్రైవేటు వాహనాలు నిత్యం వచ్చివెళుతుంటాయి. దీనికి తోడు ధాన్యం లారీలు, ఇసుక, కంకరను తీసుకెళ్లే పెద్ద పెద్ద వాహనాలు సైతం ప్రయాణిస్తుంటాయి. అలాగే ద్విచక్ర వాహనాలు సైతం అధిక సంఖ్యలో తిరుగుతుంటాయి.

దుమ్ముతో ప్రయాణికుల ఇక్కట్లు.. స్థానికుల పరేషాన్...

కాగా ఈ మార్గంలో ప్రధాన రహదారితో పాటు ఉప్పరపల్లి మార్గంలో సైతం రోడ్డంతా కంకర తేలి అద్వానంగా మారిపోయింది. ఈ మార్గంలో



తిరుగుతున్న వాహనాల మూలంగా మండల కేంద్రం పూర్తిగా దుమ్ముమయంగా మారిపోయింది. రోడ్డు పక్కన నిల్చోవాలంటేనే సాహసం చేయలేకపోతున్నారు. పెద్ద పెద్ద వాహనాలు వేయడం మూలంగా కనీసం దారి సైతం కనిపించకుండా దుమ్ము లేస్తుంది. అద్వాన్నమైన రోడ్డు దుమ్ముతో ప్రయాణికులు పడరాని పాట్లు పడుతుండగా ఇక స్థానికులు పరేశాన్ అవుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల ఉన్న నివాసాలు, వర్తక వ్యాపారాలు సైతం దుమ్ముతోనే సహ జీవనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఇండ్లన్ని దుమ్ముతో నిండిపోయి వివిధ రకాల వ్యాధుల భారిన పడుతున్నామంటున్నారు. కనీసం స్వచ్ఛమైన గాలి తీసుకునే పరిస్థితి లేదంటున్నారు. దుమ్ములేవకుండా కనీస నివారణ చర్యలైన వాటర్ క్యూరింగ్ సైతం చేయలేకపోతున్నామంటున్నారు.

ఎవరికి పట్టింపు లేదా....

కాగా ఇదే మార్గంలో నిత్యం నర్సంపేట శాసన సభ్యులతో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, నాయకులు చూస్తూ వెళుతున్నారు తప్పా ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వచ్చి వెళ్లే వీరంతా వాహనాల్లో సురక్షితంగా వెళుతున్నారు తప్పా రోడ్డును సైతం పట్టించుకోవడం లేదంటున్నారు. ఈ దుమ్ము బాదలు ఇంకా ఎన్ని రోజులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ చేసి మధ్యలో డివైడర్ వేస్తామని చెబుతున్న ప్రజాప్రతినిధులు అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మండల కేంద్రం ప్రధాన రహదారిని బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నారు.